# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

17.9.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 94 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

### మెరుపు వరదలతో ఇళ్లు, రోడ్లు ధ్వంసం

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం

వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, వాహనాలు

ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం

సీఎంలతో మాట్లాడిన ప్రధాని మోదీ, అమిత్ షా..


ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రులు

ఉత్తర భారతంలోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను క్లౌడ్ బరస్ట్ వణికించింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ఈ రెండు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకృతి బీభత్సానికి హిమాచల్ ప్రదేశ్‌లో ముగ్గురు మృతి చెందగా, రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఆస్తి నష్టం సంభవించింది. వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించి, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది.

4

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఈడీ సమన్లు



2

# సౌర విద్యుత్‌ను ప్రోత్సహించాలి

### అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయండి

### అధికారులకు సీఎం రేవంత్



హైదరాబాద్, సెప్టెంబర్16: రాష్ట్రంలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంధన శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇంధన శాఖపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు కొండారెడ్డిపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మోడల్ సోలార్ రూఫ్ టాప్ విలేజ్ పనుల వివరాలను తెలియజేశారు. ఇందిరా సోలార్ గిరి జల వికాసం ద్వారా రైతులకు సోలార్ పంప్ సెట్లను అందించాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు కంటైనర్ బేస్డ్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా మహిళా రైతులకు సోలార్ విద్యుత్ తో పాటు వారికి

మిగతా 2 లో

## నేడు ప్రజాపాలన దినోత్సవం

పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం

## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి

ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు.

2



## పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు

వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు

మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

4



## విమోచనంపై మాటమార్చిన నేతలు

తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం

బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

.. వివరాలు 3లో



## విమోచనం కాదు.. విలీనమే

సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ

.. వివరాలు 3లో



## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

200 కోట్ల మేర ఆస్తుల గుర్తింపు

2కోట్ల నగదు పట్టివేత

.. వివరాలు 2లో



# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు.

**హైదరాబాద్ :** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో

మిగతా 2 లో

## 'ఐస్‌క్రీమ్' పేరును మార్చేసిన ఘనుడు

'ఎసుకిమో'గా మార్చిన ఉత్తర కొరియా అధినేత కిమ్



4

## రెండోసారి కరిస్తే కుక్కకు జీవితఖైదు

యూపీ ప్రభుత్వం నిర్ణయం



4

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు



2

# తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రుల సమావేశంలో తుమ్మల

న్యూఢిల్లీ : రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా

మిగతా 2 లో



బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల

2



## నూతన మహిళా పాలసీ

సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి

విధి నిర్వహణలో సమర్ధంగా రాణింపు

మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం

సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ

3

# సౌర విద్యుత్‌ను ప్రోత్సహించాలి

మొదటి పేజీ తరువాయి

ఆదాయం అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, భవనాలను సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భవనాలు, పాఠశాలల సమాచారాన్ని అధికారులు సమావేశంలో వివరించారు. పునరుత్పాదక విద్యుత్ తయారీలో వీలైనంత ఎక్కువ పెట్టుబడులను ఆహ్వానించాలని, అందుకు అవసరమైన ప్రణాళికలతో పాటు, బడ్జెట్ అంచనాలను రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.



## నేడు ప్రజాపాలన దినోత్సవం

### పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం

తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెఎన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

# తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ఎ÷-లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ఎ÷-లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో



పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ.పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-దని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బి÷-డ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు



## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఎసిబి సోదాలు

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.



# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మొదటి పేజీ తరువాయి

మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

**న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

# నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

## బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు

**నల్లగొండ,సెప్టెంబర్16 :** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. పోక్సో కోర్టు తీర్పుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

## ప్రభుత్వ సలహదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం



**హైదరాబాద్ :** తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు- పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్‌ఎంఆర్‌ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్‌ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

# కళ్లు తిరిగి పడిపోయిన మధుయాష్కీ

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ అస్వస్థతకు గురయ్యారు. సెక్రటేరియట్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లిన ఆయన ఉన్నట్టుండి ఛాంబర్‌లో కళ్ళు తిరిగి పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన మంత్రి శ్రీధర్ బాబు సిబ్బందిని అలర్ట్ చేశారు. హుటాహుటినా మధు యాష్కీనీ చికిత్స నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

## పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు




**హైదరాబాద్ :** తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను దిల్‌రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ-లో ఎంపికై-న షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు- బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 17 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# విమోచనపై మాటమార్చిన నేతలు

- తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం
- బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

# పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

- మానవ అక్రమ రవాణాకు బలవుతున్న బాల్యం
- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య ఉన్న దిగువ సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేసి వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మానవ అక్రమ రవాణా సమాజంలో అత్యంత దుర్బల వర్గాల వారిపై ప్రభావం చూపుతుందన్నారు. బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్‌లో ఉన్నారని, వారంతా వారు ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తులలో పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి మీడియా ప్రతినిధులు రిపోర్టింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వారంతా దళారుల చేత మోసగించినవారై అన్నారు. దళారులు వారికి కూలి పని కల్పిస్తామని ముందుగానే అత్యధిక డబ్బులు ఆశ చూపి వడ్డీ ద్వారా అప్పులు సమకూర్చి వారి జీవితాలను, వారి కుటు-ంబాలను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరిని ఆయా యజమానులు మనుషులలాగా కాకుండా కేవలం వస్తువులుగా చూస్తూ, ఇసడించుకుని తక్కువ స్థాయి వ్యక్తులుగా ముద్రవేసి వారి జీవితాలను చెరిపెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా కొన్ని కుటు-ంబాలు తరతరాలుగా బంధించబడిన శ్రమను అనుభవిస్తాయని వారికి విముక్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. మరణించిన కార్మికుల అప్పులు వారి పిల్లలు, తోబుట్టు-వులు, తల్లిదండ్రులకు బదిలీ చేసి ఇంకా వేదిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. గృహ పని మరియు నిర్మాణం వంటి తక్కువ నైపుణ్యం కలిగిన రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు వివిధ దేశాలకు వలసల పేరుతో కార్మికులు అక్రమ రవాణాలో చిక్కుకుంటు-న్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ఎన్జీవోల బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన దర్యాప్తు ఆధారాలను సేకరించడం, ప్రాణాలతో బయటపడిన వారిని విడిపించడం, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహకారం అందించి బాధితులకు తగు న్యాయం చేసేలా కృషి చేస్తోందని ఆ బృందం సభ్యులు ఈ శిక్షణలో బోధించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, ఒ.ఃః మీడియా కమ్యూనికేషన్స్ అధిపతి ప్రియా అబ్రహాం, ఐజెఎస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# త్వరలో మహిళా పాలసీ ప్రకటిస్తాం

- సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది
- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
- మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖలు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు

## పాక్‌తో క్రికెట్ ఆడడంపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్16 :** భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు.పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

# విమోచన కాదు.. విలీనమే

## సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని.. విముక్తి దినం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం నవాబు సెప్టెంబరు 17న విధిలేక కేంద్రానికి లొంగిపోయారని పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా ఆనాడు విలీనం జరిగిందన్నారు. అందుకే దాన్ని తాము విలీనదినంగానే ప్రకటిస్తున్నామని నారాయణ చెప్పారు. దీనిని చిలువలు పలువలుగా చేసి బిజెపి రాజకీయ లబ్ది కోసం పాకులాడుతోందన్నారు. కమ్యూనిస్టులు ఆనాడు చూపిన తెగువ మరువలేనిదన్నారు. భారత్‌లో నిజాం యూనియన్ విలీనం అయ్యిందన్నది వాస్తవమని నారాయణ అన్నారు.

# కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థికసాయం

## సీఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సీఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.

# అంధ విద్యార్థులకు సంగీత పరికరాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం




# విమోచనమంటేనే పాలకుల్లో వణుకు!

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపి రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా.. వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికంగా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపే వారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధా విధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపా లనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్‌లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినో త్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించింది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. బ్రిటిషర్లు, అంతకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

- వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 16 :** ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాదూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రూడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు– విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 – 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

# 'ఐస్‌క్రీమ్' పేరును మార్చేసిన ఘనుడు

## 'ఎసుకిమో'గా మార్చిన ఉత్తర కొరియా అధినేత కిమ్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా..అన్నది సామెత. ఉత్తర కొరియా ఇందుకు అతీతంకాదు. ఎందుకంటే ఇక్కడి నయింత ఏది చెబితే అదే జరుగుతుంది. జరిగి తీరాలి కూడా. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు ఎందుకో ఐస్ క్రీమ్ మీద కోపం వచ్చింది. వెంటనే ఓ నిర్ణయం తీసుకొన్నారు. ఏకంగా దాని పేరునే మార్చేశారు. సాంస్కృతిక నియంత్రణ కోసం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అక్కడి ప్రభుత్వం చెబుతోంది. అంతేకాదు.. పనిలోపనిగా మరికొన్ని ఫేమస్ పదార్థాల పేర్లను కూడా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా 'ఐస్‌క్రీమ్' అనేది ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే పేరు. కానీ, ఉత్తరకొరియా అధినేత మాత్రం ఈ పేరు వల్ల విదేశీ ప్రభావం ప్రజలపై పడుతుందని అనుమానించారు. దీంతో ఉత్తరకొరియా భాషలో 'ఎసుకిమో'గా మార్చేశారు. లేకపోతే ఇయోరియెంబోసెంగిగా పిలవాలని మినహాయింపు ఇచ్చారు. వీటికి 'ఐసు మిఠాయి' అని అర్థం. ఈ విషయాన్ని డెయిలీ ఎన్‌కే పత్రిక పేర్కొంది. దక్షిణ కొరియా, పశ్చిమదేశాల పదాలను దేశ భాష నుంచి తొలగించడమే దీని లక్ష్యంగా వెల్లడించింది. ప్రస్తుతం ఉత్తరకొరియాలోని టూర్ గైడ్లకు వాన్సన్ సహా పలు ప్రదేశాల్లో మూడు నెలల శిక్షణ ప్రారంభించింది. దానిలోభాగంగా విదేశీ పర్యాటకులతో మాట్లాడే సమయంలో కూడా ఎటువంటి ఇంగ్లిష్ పదాలు రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలో వెల్లడించారు. అయితే విదేశీ పర్యాటకులతో అలా ఎలా మాట్లాడతామంటూ వారు తలలు పట్టుకొంటున్నారు. కిమ్ చెప్పాక చేయడం మినహా మరో ఆప్షన్ లేకపోవడంతో.. శిక్షణలకు హాజరవుతున్నారు. సాధారణంగా ఆర్కిటిక్, అలాస్కా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, సైబీరియాల్లో ఎస్కిమో అనే జాతి ఉందని మనకు తెలుసు. తాజాగా 'ఎసుకిమో' పదం కూడా దానిని పోలి ఉండటంతో గందరగోళం నెలకొంది.మరికొన్ని పదార్థాల పేర్లలో కూడా మార్పులు.. హామ్‌బర్గ్ పేరును కూడా కిమ్ మార్చేశారు. దీనిని దాజిన్–గోగి గియోపాంగ్‌గా పిలవాలని ఆదేశించారు. గ్రౌండ్ బీఫ్‌తో రెండు బ్రెడ్లు అని అర్థం. కారియోకి మెషిన్ల పేరును కూడా ఉత్తరకొరియా నియంత మార్చేశారు. పర్యాటకులు తమ దేశంలో ఉన్నప్పుడు వారు దక్షిణ కొరియా పదాలు వాడకుండా నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇటీవల కంగ్వాన్ ప్రావిన్స్‌లోని బీచ్ వద్ద వాన్సన్ అనే విలాసవంతమైన రిసార్ట్ హబ్‌ను అభివృద్ధి చేశారు. దీని అధికారి ఒకరు మాట్లాడుతూ విదేశీ ప్రభావం నుంచి ఉత్తర కొరియా వాసులను రక్షిస్తూ టూరిజాన్ని ప్రమోట్ చేయడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. గైడ్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 21న మొదలైంది. దీనిని ఆ దేశ వర్కర్స్ పార్టీ క్యాడర్ డిపార్ట్‌మెంట్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోంది. వాన్సన్ అంతర్జాతీయ టూరిజమ్ హబ్‌గా మారుతుందని కిమ్ భావిస్తున్నారు.

# రెండోసారి కరిస్తే కుక్కకు జీవితఖైదు

## యూపీ ప్రభుత్వం నిర్ణయం

**లక్నో, సెప్టెంబర్ 16 :** శునకాలు కరిస్తే శిక్ష విధిస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విచిత్ర నిర్ణయం తీసుకుంది. ఎలాంటి రెచ్చగొట్టుడు లేకుండా వీధి కుక్కలు మనుషుల్ని ఒకసారి కరిస్తే దానికి 10 రోజుల పాటు జంతు కేంద్రానికి తరలించే శిక్ష విధిస్తారు. అదే రెండుసార్లు కనుక కరిస్తే ఇక దాని జీవిత కాలమంతా జంతు కేంద్రంలోనే గడపాలి. ఇది ఒక విధంగా మనుషులకు విధించే జీవిత ఖైదు లాంటిది. అయితే దానిని దత్తత తీసుకోవడానికి అంగీకరించి, ఇక ముందు దానిని వీధిలోకి విడిచిపెట్టమంటూ ఎవరైనా అఫిడవిట్ ఇస్తే శిక్ష విధించకుండా వారికి అప్పగిస్తారు. వీధి కుక్కల ఆగడాల నివారణకు యూపీ ప్రిన్సిపల్ సెక్రటరీ అమృత్ అభిజత్ అన్ని పట్టణ, గ్రామీణ పౌర సంస్థలకు ఈ మేరకు ఈ నెల 10న ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా వ్యక్తి కుక్క కాటుకు గురై యాంటీ రేబిస్ వ్యాక్సిన్ కోసం వస్తే ఆ ఘటనను నమోదు చేసుకున్న అధికారులు ఆ వ్యక్తిని కరిచిన కుక్కను గుర్తించి మొదటి తప్పుగా 10 రోజుల శిక్ష విధిస్తారు. ఆ 10 రోజులు దాని ప్రవర్తనను గమనిస్తారు. తర్వాత దానికి మైక్రోచిప్ అమర్చి దాని కదలికలను నమోదు చేస్తారని ప్రయాగ్ రాజ్ వెటర్నరీ అధికారి బిజయ్ అమృత్ రాజ్ తెలిపారు. అదే కుక్క మరోసారి మనిషిని కరిస్తే ఇక దానికి జీవిత శిక్ష తప్పదని చెప్పారు. ఒక వేళ ఆ కుక్కను దత్తత తీసుకున్న వ్యక్తి దానిని వీధిలోకి విడిచిపెడితే ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.

# అంగప్రదక్షిణం బుకింగ్‌లో మార్పులు

## లక్కీడిప్ విధానం తీసుకొచ్చిన టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 16:** అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు విధానంలో టిటిడి మార్పులు చేపట్టింది. లక్కీడిప్ ద్వారాఎన్నికైన వారిక మాత్రమే టోకెన్లు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న ఫస్ట్ కమ్ ఫస్ట్ స్థానంలో.. లక్కీ డిప్ విధానాన్ని అమలు చేయనున్నారు. టోకెన్లు 3 నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీడిప్ సిస్టమ్ ద్వారా విడుదలవుతాయి. డిసెంబరు నెలకు సంబంధించిన అంగ ప్రదక్షిణ టోకెన్ల కోసం సెప్టెంబరు 18 నుంచి 20వ తేదీ వరకు లక్కీడిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లక్కీడిప్ ద్వారా ఎంపికైన భక్తులకు ఈ టోకెన్లు కేటాయిస్తారు. శుక్రవారాలు మినహా ప్రతిరోజు 750 టోకెన్లు, శనివారాల్లో 500 టోకెన్లు జారీ చేయనున్నట్టు– తితిదే తెలిపింది. భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు గడువు 90 రోజులకు బదులు 180 రోజులుగా నిర్ణయించారు. ఈ మార్పును గమనించి అంగప్రదక్షిణ టోకెన్లు బుక్ చేసుకోవాలని భక్తులకు తితిదే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

- గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
- మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్–1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్–1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు. అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. గ్రూప్–1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని, కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనో వేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్–1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్–1ను రాజకీయం చేస్తున్నారు. రాత్రీపగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్–1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయాడు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
17 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

**2027 వరకు కొనసాగనున్న ఒప్పందం**
**ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐకి రూ. 4.5 కోట్లు చెల్లింపు**
**బెట్టింగ్ యాప్‌లపై నిషేధంతో డ్రీమ్11తో ఒప్పందం రద్దు**
**ప్రస్తుతం స్పాన్సర్ లేకుండానే ఆడుతున్న పురుషుల, మహిళల జట్లు**




టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు ?4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన ?4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు. స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.





# ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా

## షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు

దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారిటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లో కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపోవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కొల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.

# గంభీర్‌కు నచ్చినోడే టీమిండియాకు ఆడుతాడు

## మాజీ క్రికెటర్ మనోజ్ తీవారి కీలక వ్యాఖ్య

టీమిండియాపై పూర్తి ఆధిపత్యం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌దే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అతను హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో చోటు చేసుకుంటున్న మార్పులే ఇందుకు నిదర్శనం. జట్టు ఎంపిక నుంచి మైదానంలో అనుసరించాల్సిన వ్యూహాల వరకు అన్నీ గంభీరే నిర్ణయాలు తీసుకుంటున్నాడు. గంభీర్ ఆధిపత్యం తట్టుకోలేక సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా జట్టుకు దూరమవుతున్నారనే వాదన కూడా ఉంది.తాజాగా ఈ వాదనకు బలం చేకూర్చేలా మాజీ క్రికెటర్ మనోజ్ తీవారి కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్‌కు నచ్చిన ఆటగాడే కెప్టెన్‌గా ఉంటాడని స్పష్టం చేశాడు. టీ20 జట్టులోకి శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వడం, వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పడం గంభీర్ నిర్ణయమేనన్నాడు. శుభ్‌మన్ గిల్ కోసం అద్భుతంగా ఆడుతున్న సంజూ-అభిషేక్ శర్మ జోడీని విడదీసాడని అభిప్రాయపడ్డాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడే. ఇప్పటికే తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్‌లో కూడా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. కెప్టెన్‌గా కూడా తన సామర్థ్యాన్ని చాటుకున్నాడు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకున్నాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే ముందు జింబాబ్వే పర్యటనలో అభిషేక్ శర్మ-సంజూ శాంసన్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. బంగ్లాదేశ్‌పై అద్భుతమైన ఆరంభాలు అందించారు. ఓ క్రికెట్ అభిమానిగా ఊహకు కూడా అందని బ్యాటింగ్ అప్రోచ్‌తో చెలరేగారు. వారి కారణంగా టీ20ల్లో గతంలో ఎన్నడూ లేని బ్యాటింగ్ అప్రోచ్‌ను చూశాం. ఈ ఇద్దరూ ఆటగాళ్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో అదిరిపోయే ఆరంభాలు అందించారు. ఇద్దరూ అసాధారణ ప్రదర్శనతో సెంచరీలు బాదారు. అలాంటి జోడీని విడదీసి శుభ్‌మన్ గిల్‌ను తీసుకురావాల్సిన అవసరం ఏం ఉంది? ఇందుకు కారణం ఏంటో అందరికి తెలిసిందే. ఇది ఓపెన్ సీక్రెట్. తన మాటను వినే కెప్టెన్లను మాత్రమే జట్టులో ఉండాలని గంభీర్ కోరుకుంటాడు.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు. ఏడాది తర్వాత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్.. యూఏఈతో తొలి మ్యాచ్‌లో తన శైలికి భిన్నంగా బ్యాటింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి దూకుడుగా ఆడి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కూడా గిల్ అదే అప్రోచ్‌ను కొనసాగించాడు. కానీ త్వరగానే ఔటయ్యాడు. మరోవైపు సంజూ శాంసన్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అభిషేక్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లో విధ్వంసకర బ్యాటింగ్‌తో



దుమ్మురేపాడు. సిక్సర్ల మోత మోగించాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్ 4 బెర్త్‌ను దక్కించుకుంది. ఒమన్‌తో శుక్రవారం ఆఖరి మ్యాచ్ ఆడనుంది.



# పాంటింగ్ ఫేక్ కామెంట్స్ వైరల్

ఆసికప్ 2025 టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ ఫలితం కంటే.. షేక్ హ్యాండ్ వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో కనీస పోటీ ఇవ్వలేకపోయిన పాకిస్థాన్.. తమ చెత్తాటను విశ్లేషించుకోవాల్సింది పోయి భారత ఆటగాళు షేక్ హ్యాండ్ ఇవ్వలేదని గగ్గోలు పెడుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారంపై ఐసీసీకి ఫిర్యాదు చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ).. భారత జట్టుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.అంతేకాకుండా టాస్ సమయంలో భారత కెప్టెన్‌ను షేక్ హ్యాండ్ ఇవ్వదని మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తమ కెప్టెన్‌కు చెప్పాడని, అతన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. లేకపోతే టోర్నీ నుంచి వైదొలుగుతామని కూడా హెచ్చరించింది. అయితే ఈ వివాదంలోకి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను పాకిస్థాన్ నెటిజన్లు లాగారు. షేక్ హ్యాండ్ వివాదంలో భారత్‌ను తప్పుబట్టాడని సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారానికి తెరలేపారు.'పాకిస్థాన్‌పై సాంకేతికంగా భారత్ గెలిచినా.. క్రీడాస్ఫూర్తిని మరిచి షేక్ హ్యాండ్ ఇవ్వకుండా నైతిక ఓటమిని మూటగట్టుకుంది. ఓడినా.. పాక్ ఆటగాళ్లు నిఖార్సయిన యోధులు'అని రికీ పాంటింగ్ స్కై స్పోర్ట్స్‌తో అన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని రికీ పాంటింగ్ ఖండించాడు. ఆసియా కప్ 2025 గురించి తాను ఒక్క మాట కూడా మాట్లాడలేదని సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశాడు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా తన పేరిట ప్రచారం అవుతున్న వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని పేర్కొన్నాడు.'నేను మాట్లాడని విషయాలు అన్నట్లు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. నిజానికి ఆసియా కప్ టోర్నీ గురించి నేను ఎక్కడా మాట్లాడలేదు. అందరూ ఈ విషయాన్ని గమనించాలి.'అని రికీ పాంటింగ్ ట్వీట్ చేశాడు. స్కై స్పోర్ట్స్ కామెంట్రీ ప్యానెల్‌లో తాను లేనని కూడా స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన టీమిండియా.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు పాకిస్థాన్ భవితవ్యంపై యూఏఈపై ఆధారపడి ఉంది. బుధవారం యూఏఈతో పాక్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే గ్రూప్-ఏ నుంచి రెండో టీమ్‌గా సూపర్-4కు చేరుతుంది. ఒకవేళ పాక్ సూపర్ -4 చేరితే.. ఆదివారం మరోసారి భారత్‌తో తలపడుతుంది.

# హాంకాంగ్‌ను చిత్తు చేసిన లంక



ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక, ఆఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ లకు చాన్స్ ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది.

పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది. ఆరు వికెట్లను కోల్పోయి, టార్గెట్ ను ఛేదించింది. ఆరంభంలోనే కుశాల్ మెండిస్ (11), కమిల్ మిషారా (19) ఔటైనా, కుశాల్ పెరీరా (20)తో చక్కని భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రౌండ్ కు నలువైపులా బౌండరీలు బాదుతూ, వేగంగా పరుగులు సాధించాడు. ఈక్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఔటయ్యాడు. ఈ దశలో వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా, దసున్ షణక (6 నాటౌట్), వనిందు హసరంగా (20 నాటౌట్) కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ వేగంగా ఆడి ఏడో వికెట్ కు కీలకమైన 26 పరుగులు జోడించి, జట్టును ఒడ్డున పడేశారు. నిసాంకకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు దక్కింది. మంగళవారం ఆఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆఫ్గాన్ గెలిచినట్లయితే లంకతోపాటు ఆఫ్గాన్ జట్టు కూడా సూపర్-4కి చేరుకుంటుంది. ఒకవేళ బంగ్లా గెలిస్తే, లంక-ఆఫ్గానిస్థాన్ మ్యాచ్ ఫలితం తేలే వరకు ఆగాల్సి ఉంటుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# ఓజి విడుదలకు ముందే సెన్సేషన్

## ఆస్ట్రేలియా, అమెరికాలో భారీగా బుకింగ్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఓజిపై క్రేజు రోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. టీజర్, గ్లింప్స్, పోస్టర్లు, పాటలు అంటూ వచ్చిన ప్రతి అప్డేట్‌కి భారీ రెస్పాన్స్ రావడం చూస్తుంటే, ఈ సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్‌లో ఉందో స్పష్టమవుతోంది. తెలుగులోనే కాకుండా, విదేశాల్లోనూ క్షఫ ఫీవర్ జోరుగా నడుస్తోంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ మెల్‌బోర్న్ థియేటర్‌లో టికెట్లు- నిమిషాల్లోనే సేల్ కావడం సినిమాపై భారీ అంచనాలను స్పష్టం చేస్తోంది. డిమాండ్ పెరగడంతో థియేటర్ యాజమాన్యం అదనపు షోలు ఎ÷-లాన్ చేస్తోంది. ఓ తెలుగు సినిమా అంత త్వరగా విదేశాల్లో టికెట్లు- అమ్ముడవడం చాలా అరుదైన విషయమే. అమెరికాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అక్కడి తెలుగు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో ఓ రేంజ్‌లో వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. ఇండియాలోనూ సినిమాపై మాస్ లెవెల్‌లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోకి భారీ రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం మేరకు -ట్రైలర్‌ను సెప్టెంబర్ 18 లేదా 20న విడుదల చేయనున్నారు. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం ట్రైలర్ కట్ మీద పూర్తి ఫోకస్ పెడుతున్నాడట. ఈ మూవీని అత్యాధునిక -టె-క్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. -ట్రైలర్ నుంచి థియేటర్ రిలీజ్ వరకూ ప్రమోషనల్ స్ట్రాటజీ అంతా పక్కా ప్లాన్‌తో చేస్తున్నారు. సెప్టెంబర్ 25 వరల్డ్‌వైడ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. దసరా సీజన్‌ను టార్గెట్ చేస్తూ రిలీజ్ చేయడం, సినిమాకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ దసరాకి బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది.





# ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్

టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజి'. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్కీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉ ంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర

పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎ÷-లాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.




# ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ

## జత కుదరిందంటూ మూవీ టాక్

జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉ న్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు- సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు. ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం. సినిమా హిస్టరీ బుక్స్

కాంతార' ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.



# ఆకట్టుకుంటున్న రాశి ఖన్నా!

ప్రముఖ యంగ్ హీరోయిన్ రాశి ఖన్నా గురించి పరిచయాల ప్రత్యేకంగా అవసరం లేదు.. విలక్షణమైన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ మెప్పిస్తుంది. ఒకవైపు హీరోయిన్ గానే కాకుండా మరొకవైపు డెవిల్ పాత్రలతో కూడా ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తనకంటూ ఒక మంచి మార్క్ క్రియేట్ చేసుకున్న ఈ చిన్నది.. తొలిసారి తెలుగులో అవసరాల శ్రీనివాస్ తొలి దర్శకత్వంలో వచ్చిన 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో ఇండస్ట్రీకి హీరోయిన్ గా పరిచయ-ఎమైంది. ఆ తర్వాత అక్కినేని ఫ్యామిలీ ప్రెస్టేజియస్ మూవీ గా వచ్చిన 'మనం' సినిమాలో అతిథి పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈమె.. జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీం, హైపర్, జైలవకుశ, రాజా ది గ్రేట్, వెంకీమామ, ప్రతిరోజు పండగే, వరల్డ్ ఫేమస్ లవర్ ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగులో చాలా చిత్రాలలోనే నటించింది. తెలుగులోనే కాదు తమిళంలో కూడా సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించిన రాశి కన్నా.. మూడు వెబ్ సిరీస్లలో కూడా నటించిన విషయం తెలిసిందే. ఇకపోతే 2014లో వచ్చిన ఊహలు గుసగుసలాడే సినిమాతో ఉత్తమ తొలి నటిగా సైమా అవార్డు అందుకుంది. ఇకపోతే గత ఏడాది తమిళ్, హిందీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఈ ఏడాది పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన శ్రీ లీల హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో తాను నటిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్ నుండి ఒక ఫోటోని షేర్ చేస్తూ పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసింది రాశి ఖన్నా.

# మళయాల స్టార్ మోహన్‌లాల్ వృషభ

## 18న విడుదల కానున్న టీజర్

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'వృషభ'. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు- టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 18న విడుదల చేయనున్నట్లు- తెలిపారు. ఈ సినిమా కథ పురాణాల నేపథ్యంలో, తండ్రీకొడుకుల మధ్య సాగే భావోద్వేగపూరిత పోరాటంగా ఉ ండబోతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నంద కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో నిర్మిస్తున్నారు.



# మిరాయ్..మహాబలుడు కాపీయా

## తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు-, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు.అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీవట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కికి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉ న్నాయని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా టీ-÷-వట్ చేశారు. మొత్తానికి 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టిస్తూనే, కాపీ వివాదంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
17 సెప్టెంబర్2025


# మన్యంకొండలో వైభవంగా అగ్నిగుండం



- సాంప్రదాయ రీతిలో వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు
- భక్తులకు అలంకరణలో దర్శనమిచ్చిన వీరభద్ర స్వామి వారు

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 16 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుబంధ దేవాలయం, దేవస్థానం క్షేత్రపాలకుడు శ్రీ వీరభద్ర స్వామి ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి ఏడాది స్వామివారి ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ అగ్నిగుండంలో అగ్ని కీలలపై నడిచి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు సోమవారం రాత్రి దేవాలయ ఆవరణలో నందికొళ్ల సేవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చకులు పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారిని వివిధ రకరకాల పూలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో స్వామివారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలక మండల సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారిలతో పాటు దేవస్థానం సిబ్బంది, పురోహితులు, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఘనంగా కుంభం శివకుమార్ రెడ్డి జయంతి వేడుకలు
- రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ....
- పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్. సూర్య మోహన్ రెడ్డి....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎన్. సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఇంద్ర గాంధీ చౌరస్తాలో భారీగా బానసంచాలను పేల్చారు. కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా నాయకులు ఎన్.సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ శివ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని నారాయణపేట జిల్లాలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపతమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాను చాటాలన్నారు. మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, మరికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి, రాఘవేంద్ర, చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, హర్షవర్ధన్ రెడ్డి, రామకృష్ణ, కే సూర్యప్రకాష్, సురేందర్ గౌడు, ఆనంద్ కుమార్,

# సమస్యల పరిష్కారం కోసం చర్చకు రండి

- అంగన్వాడీ టీచర్ల సమస్యలను క్యాబినెట్‌లో చర్చిస్తానని మంత్రి హామీ....
- మంత్రి ఇంటి ముట్టడికి వచ్చిన అంగన్వాడీ టీచర్లను సాదరంగా ఆహ్వానించిన వాకిటి శ్రీహరి.....
- సమస్యలపై 15 అంశాల వినతి పత్రాన్ని మంత్రికి అందజేసిన అంగన్వాడీ టీచర్లు.....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** ప్రచారం కోసం మంత్రుల ఇళ్లను ముట్టడించడం ద్వారా ఒరిగేదేమీ లేదని, సమస్యల పరిష్కారం కోసం కూర్చొని చర్చిద్దాం అని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారు అన్నారు. సోమవారం మక్తల్‌లో అంగన్వాడీ టీచర్లు, సీఐటియు నాయకులు మంత్రి వాకిటి శ్రీహరి గారి ఇంటి వద్ద ముట్టడికి వచ్చిన సందర్భంగా, వారిని గౌరవంగా తన నివాసం ప్రాంగణంలోకి ఆహ్వానించి కూర్చొని సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1975లో అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించిన తరువాత, సమాజానికి, ముఖ్యంగా గ్రామీణ బాలల ఆరోగ్యానికి, విద్యకు అవి ఎంతగానో తోడ్పడుతున్నాయని గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్లు, గృహాలకు ఉచిత కరెంట్, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అయితే, ప్రస్తుతం టీచర్లు ఉంచిన అన్ని సమస్యలను త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించి అమలు దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటరామరెడ్డి, ప్రాజెక్ట్ నాయకులు, మండల అధ్యక్షులు కలిసి 15 అంశాల వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.మంత్రి వాకిటి శ్రీహరి గారు వినతి పత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉన్నామని, టీచర్ల న్యాయమైన డిమాండ్లు సాధించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎన్ సి డి ఆన్లైన్ ప్రోగ్రామ్ నుండి ఏఎన్ఎం లను తొలగించాలి



పేట జిల్లా కలెక్టర్ కు వినతి....

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 16 :** ఎన్ సి డి ఆన్లైన్ ప్రోగ్రాం నుండి ఏఎన్ఎం లను తొలగించాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి మెమోరం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఏఎన్ఎంలు ఎన్ సి డి ఆన్లైన్ ప్రోగ్రాం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనివల్ల ఆఫ్ లైన్ పని చేస్తూ ఆన్లైన్ లో కూడా చేయడం వల్ల ఉదయం నుండి రాత్రి వరకు దాదాపు 12 గంటల నుండి 14 గంటల వరకు పని చేయాల్సి వస్తుంది దీనివల్ల వారు మానసికంగా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఉంది, చాలామందికి పని ఒత్తిడి తట్టుకోలేక బీపీ షుగర్లు వచ్చి రోగాల బారిన పడుతున్నటువంటి పరిస్థితి ఉంది ప్రజలకు ఆరోగ్య విషయాలు చెబుతూ వారి ఆరోగ్య బాగు కొరకు కృషి చేస్తున్నటువంటి ఏఎన్ఎం లను ప్రభుత్వం అనారోగ్యానికి గురి చేస్తున్నది పని ఒత్తిడి కారణంగా వీరు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు కావున ప్రభుత్వం ఆలోచన చేసి ఎన్ సి డి ప్రోగ్రాం నుండి ఆన్లైన్ వర్క్ నుండి వీరిని మినహాయించగలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకులు కాశప్ప ఏఎన్ఎంలో యశోద గోవింద రాజేశ్వరి రాములమ్మ బాల చంద్రమ్మ సత్యమ్మ అలివేలమ్మ రాములమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నాయకులు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో చేనేత కార్మికుల సమస్యలపై కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చి వస్తున్న సమయంలో కలెక్టర్ ఆఫీస్ ముందు క్రీడ యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారు కెంచ నారాయణ కలిసి అలింగనం చేసుకోవడం జరిగింది. గత 30 సంవత్సరాల అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ, జిల్లా సహా కార్యదర్శి ఏ నరసింహ, మైనార్టీ కాలనీ అధ్యక్షులు సాదిక్, గాంధీనగర్ చేనేత కార్మికులు, అంబర్ నాథ్ గుండ, మహేష్ కమలాపూర్, నాగేందర్ ఏడీకే, సచిన్, జ్ఞాని నందు, అశోక్ ఏడికె తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సమక్షంలో యూరియా పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో రైతన్నలు నానా కష్టాలు పడుతున్నారు. మంగళవారం ధన్వాడ మండల పోలీసుల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి,,పాత పల్లి, కిష్టాపురం, రామకృష్ణ పల్లి, గునుముకుల, గిరిజన తండాల రైతులు యూరియా కోసం ధన్వాడ మండల కేంద్రానికి చేరుకొని యూరియా కోసం గంటల తరబడి నీచీ ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి జీవో విడుదల

బీజేపీ నాయకులు సంబరాలు



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** మానేరు వాగు మీద బ్రిడ్జి నిర్మాణానికి 77, కోట్లతో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జీవోను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినందున మంగళవారం గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మరియు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు పుల్లెల జగన్మోహన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు .బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు ఇప్పించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు గన్నేరువరం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో విలాసారం రామచంద్రం, బండి తిరుపతి, మచ్చ బాలరాజ, పుల్లెల రాము, కాంతాల రాజిరెడ్డి, బద్దం అనంతరెడ్డి, బోడ భాస్కర్ రెడ్డి, మునిగంటి లింగయ్య, గంట గౌతమ్, అరికాంతం నరసింహారెడ్డి, కూర హరీష్, సతీష్, దాడిగొప్ప వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ పనులు పూర్తి

- లబ్దిదారును అభినంధించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్

**నేటి సాక్షి - బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లెలో ఇందిరమ్మ ఇళ్ళు స్లాబ్ పనులు పూర్తయ్యాయి. చందయ్యాపల్లెలో మంజూరైనా మ్యాకల చిలుకమ్మ ఇందిరమ్మ ఇళ్ళు పనులు తొందరగా జరుగుతుండగా మంగళవారం స్లాబ్ పనులు ప్రారంభించి పూర్తి చేశారు. బుగ్గారం మండలంలో 155 ఇందిరమ్మ ఇళ్ళు పనులు ప్రారంబం కాగా చందయ్యా పల్లెలో మ్యాకల చిలుకమ్మ ఇళ్ళు మండలంలోనే మొట్టమొదటి ఇళ్ళు స్లాబ్ వేయగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ నిర్మాణ పనులను పరిశీలించి లబ్దిదారు చిలుకమ్మను అభినందించారు.సుభాష్ వెంట మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగునూరి నర్సాగౌడ్, మాజీ సర్పంచులు ఎన్నం కిషన్ రెడ్డి, కొండపల్లి సంతోష్ రావు,తాండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ నాయకులు గట్టు గ%శీ%గారం,రాచర్ల మల్లయ్య, చల్ల తిరుపతి,గాదె శంకర్, చుక్క సుధాకర్, కలమడుగు పోచయ్య, మ్యాకల వెంకటేష్, బియ్యాల రాయమల్లు,మ్యాకల ధర్మయ్య, బియ్యల కొమురయ్య, గడ్డం మహేష్, నరేష్ తదితరులున్నారు.




# ధన్వాడలో ఘనంగా కుంభం శివకుమార్ రెడ్డి జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తాలో మంగళవారం మాజీ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి జయంతి వేడుకలను ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ధన్వాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ బ్లడ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శివకుమార్, సుధాకర్ రెడ్డి, రహిమాన్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య గౌడ్, నాయకులు చిట్టెం రాఘవేంద్ర, నీరటి రామచంద్రయ్య, ఊసు బాలకృష్ణ, నిరంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎం బాలయ్య, చిన్నరాజు, సంద రాజు, మహేష్, వెంకటేష్, సుధాకర్, నరేందర్ గౌడ్, లింగం గౌడ్, అయ్యప్ప రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 16 :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ వచ్చినా సందర్భంగా కాప్రా మండలానికి చెందిన 13 మందిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భగా వారికి అభినందనలు తెలిపారు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఇలాంటి అవార్డ్ లు మరెన్నో అందుకోవాలి అని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓనర్సింహా స్కూల్ హెడ్ మాస్టర్ అరుణ కుమారి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్లో రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతం

**ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 16 :** హబ్సిగూడ డివిజన్ వాసవి నగర్, వెంకట్ రెడ్డి నగర్, కామాక్షి పురం లైన్ లో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేసిన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కాలనీ వాసుల ఫిర్యాదు తో రానున్న బతుకమ్మ దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని సమంధిత అధికారుల తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ చేవెళ్లి, కాలనీ వాసులు, శ్రీను, రాజేష్, రాధా,మంగళమ్మ,శివ,జెశ్వంత్,నాని, సాయి కాలనీ వాసులు పాలుగోనటం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



గన్నేరువరం మండల గుండ్లపల్లె రైతు వేదిక లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండల్ ఎమ్మార్వో జక్కని నరేందర్ గారు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినారు ఇందులో పాల్గొన్నవారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి గారు కరీంనగర్ కోపరేటివ్ డైరెక్టర్ అలవాల కోటి గారు గన్నేరువరం మండల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుంటుక లింగయ్య గారు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందినవారు అటికేం మధుసూదన్ అటకం కనుక లక్ష్మి రాపోలు రాజేశం గారి కి చేసినారు

# అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం



- వెంకటేశ్వర కాలనీ లో విస్తృతం గా పర్యటించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 16 :** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు కాలనీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు అతిత్వరలో వెంకటేశ్వర కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు నిర్మాణం పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు ఏసోజు నరసింహ చారి బాకారం లక్ష్మణ్ సల్ల ప్రభాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి చంద్రశేఖర్, మరియు అన్నపురెడ్డి అపూర్ణ సోమయ్య, పేరయ్య రవీందర్ , శ్రీనివాసరావు, బాబీ,ముకుంద, కే వెంకటేష్ గౌడ్, స్వామి,వెంకటేష్ యాదవ్, వెంకటరమణ రెడ్డి ఆర్ సురేష్, పాల్గొన్నారు.

# టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా సందడి



- జగిత్యాల జిల్లా విద్యార్థుల ప్రతిభ వెలుగులు
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వెల్లడి

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో మంగళవారం జరిగిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ TLM మేళాను కలెక్టర్ బి. సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు సాంకేతిక రంగం వైపు దూసుకెళ్తోందని, అందువల్ల ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు.




**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**

టిఎల్‌ఎం వినియోగం వల్ల తరగతి గదుల బోధన మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి, రీడింగ్, రైటింగ్ పట్ల మరింత ఆసక్తి కలిగేలా ఉపాధ్యాయులు టిఎల్‌ఎంను వినియోగించాలని సూచించారు.

**జిల్లావ్యాప్తంగా 200 ప్రదర్శనలు**

జిల్లాలోని ప్రతి మండలం నుండి 10 మంది ఎంపికచేసి మొత్తం 200 ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీకి జిల్లాలోంచి 8 మంది ప్రతిభావంతులను ఎంపిక చేసి పంపనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పటిష్ట భద్రత

- ఈవీఎం గోదాము తనిఖీ
- సిసి కెమెరాల పనితీరుపై ప్రత్యేక దృష్టి
- భద్రతా ఏర్పాట్లు పరిశీలన

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం ధరూర్ క్యాంప్‌లో ఉన్న ఈవీఎంల గోదామును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ప్రతినెలా జరుగుతున్న ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాంలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట భద్రత ఉండాలని, నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, ఎలెక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ ఉన్నారు.



# దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

- కోరుట్లలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ
- గణేశ నవదుర్గా మండలి-త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో పట్టణం అభివృద్ధి చెందుతుందని, భక్తులు అందరూ ఉత్సవాలలో పాలుపంచుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నవరాత్రుల ప్రాముఖ్యత

సభ్యులు మాట్లాడుతూ, నవరాత్రులు శక్తి ఆరాధనకు ప్రతీకలని, తొమ్మిది రోజులపాటు జరిగే అమ్మవారి పూజల్లో పాల్గొన్నవారికి సర్వశక్తుల కటాక్షం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంతోషం, సిరిసంపదలు వర్షించేందుకు అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని కోరారు. దేవీ నవరాత్రి ఉత్సవాల షెడ్యూల్ సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వద్దకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉత్సవాలు సెప్టెంబర్ 22న ప్రారంభమై అక్టోబర్ 2న ముగుస్తాయి అని తెలిపారు. ఉత్సవాల ముఖ్యమైన కార్యక్రమాలు ఇలా ఉన్నాయి:సెప్టెంబర్ 26 (శుక్రవారం): పంచమి బోనాలు – భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనేందుకు ఏర్పాట్లు సెప్టెంబర్ 27 (శనివారం): లక్ష గాజుల అర్చన – అమ్మవారికి భక్తులు సమర్పించే ప్రత్యేక ఆరాధన సెప్టెంబర్ 29 (సోమవారం): సరస్వతి పూజ – విద్యార్థుల కోసం సామూహిక అక్షరాభ్యాసం సెప్టెంబర్ 30 (మంగళవారం): దుర్గాష్టమి – చండి హవనం, లక్ష పుష్పార్చన అనంతరం అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారం కోరిన సమితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి సమితి అన్ని ఏర్పాట్లు చేస్తోందని, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని మండలి సభ్యులు ఆకాంక్షించారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్షిప్ లను విడుదల చేయాలి
- ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ మండలం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు రూ, 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8,300 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ పథకాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయని యెడల ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సూరీటీ.బన్నీ,రాకేష్, బాల్రాజ్, మహేష్,కళాశాల అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న,పవిత్ర, రవి, అన్వర్,పండు, అనిల్, మహిళా కార్యకర్తలు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కమలం జెండా ప్రజల్లోకి- మోడీ ఎజెండాతో విజయమే లక్ష్యం

- కాంగ్రెస్ హామీలన్నీ వమ్మని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూరభి నవీన్ కుమార్ పిలుపు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూరభి నవీన్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బీభత్సంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయారని మండిపడ్డారు. పేదల గుండెల్లో ఆశలు రగిలించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఆశలనే బూడిద చేశారని ఆయన వ్యాఖ్యానించారు.

## బీజేపీ జెండాతో కదం తొక్కుతాం

నవీన్ కుమార్ మాట్లాడుతూ, 'బీజేపీ కార్యకర్తలారా, కమలం జెండా చేతబట్టి కదం కదం తొక్కండి. గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి ఇంటిలోకి వెళ్లి మోడీ ఎజెండా చాటి చెప్పండి. ప్రజలకు నిజమైన అండగా నిలిచే పార్టీ బీజేపీయే అని వారిని నమ్మించండి..' అని పిలుపునిచ్చారు.

## మోడీ ఎజెండా - పేదల అండ

దేశమంతా నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన వివరించారు. పేదల సంక్షేమమే ప్రధానం చేసే ఏకైక పార్టీ బీజేపీ అని, ప్రతి గుండెల్లో మోడీ ఎజెండా నిండిపోవాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. బీదలకు అండగా, యువతకు మార్గదర్శకంగా, రైతులకు తోడుగా నిలవగల శక్తి కమలమేనని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డ్ మెంబర్ల స్థాయిలో గెలుపే తమ ధ్యేయమని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో కమలం జెండాను ఎగురవేసి, గ్రామ పల్లెల్లో బీజేపీ పటిష్ట బలగాన్ని తయారు చేయాలని సూచించారు.

## కాషాయ సైనికులకు పిలుపు

బీజేపీ కాషాయ సైనికులు ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన ఆహ్వానించారు. 'ప్రజా నమ్మకాన్ని గెలుచుకోవడమే మా అసలు లక్ష్యం. ఒక్కొక్కరి వద్దకు వెళ్లి బీజేపీ పాలనలో సాధ్యమైన మార్పులను వివరిస్తే గెలుపు మనదే' అని కార్యకర్తలకు ధైర్యం నూరిపోశారు.



# ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలి

- మాలల హక్కుల కోసం ఉద్యమం
- రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం నవంబర్ 26న ఛలో ఢిల్లీకి పిలుపు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన మాలమహానాడు సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ, మాలల అస్థిత్వం కోసం, రాజ్యాంగ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వర్గీకరణ పేరుతో మాలలపై పైశాచికత్వం చూపిస్తున్న పాలకుల అణచివేతను ఎదుర్కొంటూ, మాలల ఉనికిని కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలి

ప్రస్తుత పరిస్థితుల్లో మాలలకు ఉన్న రిజర్వేషన్ శాతం సరిపోవడం లేదని, కనీసం 20 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి, రాజకీయాల్లో మాలలకు న్యాయం జరగాలంటే ఇది తప్పనిసరి చర్య అని పిల్లి సుధాకర్ హితవు పలికారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ఛలో ఢిల్లీ

రాజ్యాంగ పరిరక్షణ కోసం, తమ హక్కుల సాధన కోసం నవంబర్ 26న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమావేశంలో ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా మాలలు ఐక్యంగా చేరి ఢిల్లీ యాత్ర విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా కమిటీ నియామకం

మాలమహానాడు జిల్లా కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు అడహక్ కమిటీని నియమించినట్లు సమావేశం తెలిపింది. ఈ కమిటీ ద్వారా గ్రామ స్థాయి వరకు మాలల సమస్యలను గుర్తించి, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బంద శంకర్ (మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు), జైభీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర కన్వీనర్ అసాది పురుషోత్తం, ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య, వెన్న రాజు, సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, పొనుగంటి రాజయ్య, సుమన్, ఎలుక కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్పీని అభినందించిన పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

## లాన్ టెన్నిస్ లో ప్రతిభ చూపిన అదనపు ఎస్పీ



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 16 :** హైదరాబాదులో జరిగిన 22వ ఓపెన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ నేషనల్ లెవెల్ లో 55 ఏజ్ కేటగిరిలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ మరియు మల్టీ జోన్ -1 ఇజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ లు లాన్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో పోటీపడి ఫైనల్ లో జూబ్లీ హిల్స్ టీమ్ పై గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా నుండి పాల్గొన్న అదనపు ఎస్పీని, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ విధుల పట్ల కర్తవ్యం నిబద్ధతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం అని అదనపు ఎస్పీ సాధించిన విజయం యువ పోలీసులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మరిన్ని విజయాల సాధించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థిని తలపై కొట్టిన టీచర్.

## చిట్లిన పుర్రె ఎముక




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల్ చిత్తూర్ డిస్టిక్ పుంగనూరు నియోజవర్గంనియోజకవర్గ ఇన్చార్జ్ 16/09/2025 చిత్తూరు జిల్లా పుంగనూరు లోని భాష్యం స్కూల్లో దారుణం చోటు చేసుకుంది 6 వ తరగతి విద్యార్థిని తలపై బ్యాక్ తో కొట్టిన టీచర్ సలీం విద్యార్థి పుర్రె ఎముక చిట్లిది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 10న జరిగిది ఈ సంఘటనలో 11 ఏళ్ల స్వాతి నాగశ్రీ అనే విద్యార్థిని గాయపడింది. మూడు రోజుల పాటు తలనొప్పితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకెళ్లగా, విద్యార్థిని స్వాతి నాగశ్రీ కి. పుర్రె ఎముక చిట్లినట్లు మదనపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యులు నిర్ధారించారు. బాలిక తల్లిదండ్రుల మేరకు విద్యార్థిని తల్లి ఫిర్యాదు మేరకు పుంగనూరు పోలీసులు స్కూల్ యజమానంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇదే విషయంపై విద్యార్థి సంఘంలు ఆగ్రహం వ్యక్తం చేశారు .

# స్నేహ మంటే ఇదేరా

## స్నేహితుని కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం



**నేటిసాక్షి/మంగపేట :** దోస్త్ మేర దోస్త్ తూహై మేరీ జాన్ వాస్తవం రా దోస్త్ నువ్వే నా ప్రాణం అనే పాటకు నిర్వచనం అయ్యారు ఆ స్నేహితులు ఎప్పుడో 30 ఏండ్ల కింద కలసి చదువుకున్నారు కానీ ఆనాటి స్నేహంను ఇప్పటికి మరువలేదని చెప్పవచ్చు ఆ మిత్రులను చూస్తే స్నేహమంటే ఇదేరా అని పిస్తుంది మండలంలో రమణక్కపేట గ్రామానికి చెందిన వీర్ల రామచందర్ రావు మృతి చెందాగా అతనితో పాటు కలసి చదువుకున్న 1987-88 చెందిన పదో తరగతి బ్యాచ్ చెందిన చిన్న నాటి స్నేహితులు అందరు కలసి కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నా వారి కుటుంబాన్ని తోటి స్నేహితుని కుటుంబంకు మేము ఉన్నాము అంటూ మృతునితో పాటు 10 తరగతి వరకు చదివిన అందరు కలసి 50 వేల రూపాయలు రామచందర్ రావు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తోటి స్నేహితునికి అండగా నిలిచి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో 87-88 పదో తరగతికి చెందిన వారు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కుడు బ్రిడ్జి జేఏసీ చైర్మన్

## సంపతి ఉదయ్ కుమార్



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మూడు మండలాల ప్రజల అభివృద్ధి కోసం 2013 నుండి బ్రిడ్జి కోసం ఒంటరి పోరాటం చేసి తర్వాత కమిటీని నియమించి బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్ ఉదయ్ కుమార్ అన్ని వర్గాల ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ధర్నాలతో పట్టు వదలని విక్రమార్కుడిలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలను ఒప్పించి నేడు బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
బుధవారం
17 సెప్టెంబర్2025

# ర్యాగింగ్ నేరం-భవిష్యత్తు నాశనం

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరిక
- జగిత్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై మంగళవారం ఐఎంఏ హాల్‌లో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

### ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ర్యాగింగ్ అనే అనైతిక చర్యలో పాల్గొనడం చట్ట రీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ర్యాగింగ్ వల్ల బాధిత విద్యార్థుల మానసిక స్థితి దెబ్బతింటుందని, ఇలాంటి ఘటనల కారణంగా అనేకమంది తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు.

### ర్యాగింగ్ చేస్తే శిక్షలు తప్పవు

'ర్యాగింగ్ నిరోధక చట్టం' ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్నవారిపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కళాశాల నుండి బహిష్కరణ, స్కాలర్‌షిప్ రద్దు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాల కోల్పోవడం వంటి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. 'విద్యార్థులు ఈ విషయం ఎప్పుడూ గుర్తుంచుకోవాల'ని ఎస్పీ హితవు పలికారు.

### స్నేహపూర్వక వాతావరణం అవసరం

సీనియర్లు జూనియర్లకు భయం కలిగించకుండా, ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని ఆయన సూచించారు. కళాశాలలో ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు సహకరించుకుని, స్నేహపూర్వక వాతావరణంలో చదువుకుంటే కళాశాలకు మంచి పేరు వస్తుందని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

### సహాయం కోసం 100 నంబర్

ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. అదేవిధంగా ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధ్యాపకులకు ఆదేశించారు.

### ప్రశ్నోత్తరాలు - బహుమతులు

ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ విద్యార్థులను ర్యాగింగ్ దుష్పరిణామాలపై ప్రశ్నలు అడిగి అవగాహన స్థాయిని పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్, అధ్యాపకులు మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్నసిరిసిల్లా మాల మహానాడు అధ్యక్షులుగా నీరటి శ్రీనివాస్..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్లా నూతన అధ్యక్షులు గా నీరటి శ్రీనివాస్ ని ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గూడ బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ కిరణ్, ఉపాధ్యక్షులు మూలే కిషోర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాలుక సత్యం, రాష్ట్ర కార్యదర్శి రొద్ద రాంచంద్రం, సిరిసిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల. రాజ్ కుమార్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల కమలాకర్, రాజన్న సిరిసిల్లా జిల్లా మాల ఐక్య వేదిక అధ్యక్షులు తుంగ శివరాజ్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు అన్ని గ్రామాలా మాల కుల బాందవులు పాల్గొన్నారు..

# వర్షాలకు కూలిన ఇల్లు

### అధికారులు ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు రాస్తారో




**నేటి సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 16 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇంకా గుడిసెలకు, కూలిపోయే దశలో ఉన్న ఇండ్ల వారికి పేదలకు చేరలేకపోయింది. ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని గ్రామ సెక్రటరీల చుట్టూ ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా అయింది అధికారులు మా చేతుల్లో ఏమి లేదు అంతా పైనుంచి వస్తున్నాయి మేము ఇల్లు ఇవ్వలేము అని చేతులు దులిపేసుకుంటున్నారు తిమ్మాపూర్ గ్రామంలో పోసానిపల్లి బాలమణి ఇల్లు నిన్నటి వర్షాల కారణంగా కూలిపోయింది ఇందిరమ్మ ఇల్లు పథకం వస్తే కట్టుకుందామని చూస్తున్నాను అని తెలిపారు ఇలాంటి పరిస్థితి మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో వర్షాలకు కూలి ప్రమాదంలో ఇండ్లు ఉన్నాయి ఇప్పటికీ మండలంలో సాంక్షన్ అయిన ఇండ్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వలేదు అధికారులు ప్రస్తుతం జగదేవపూర్ మండలంలో ఎవరికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలో చూసి వారికి ఇల్లు వచ్చే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శ



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. గన్నేరువరం గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి పెద్దమ్మ చింతల వజ్రమ్మ, మాదాపూర్ గ్రామ కాంగ్రెస్ నేత గొడుగు స్వామి తండ్రి అయిలయ్య, గునుకుల కొండాపూర్ లో న్యాలపట్ల నర్సవ్వ మరణించగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఈ ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పులి కృష్ణ, కొమ్మెర రవీందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మాతంగి అనిల్ కళ్లెం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడ్ని కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 16:** టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో దేవరకద్ర ఎమ్మెల్యే కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే





- మిడ్తూరు హాస్పిటల్ అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొన్న: ఎమ్మెల్యే . గిత్త . జయసూర్య

**నేటి సాక్షి:నందికొట్కూరు మిడ్తూరు సెప్టెంబర్ 16 :** మిడ్తూర్ మండల సామాజిక ఆరోగ్య కేంద్రం గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహించిన లిహాస్పటల్ సామాఖ్య అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అనంతరం: ఎక్స్‌ఆర్, యూనిట్ ను, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మరియు 13 సెంట్లు స్థలం హాస్పిటల్ అభివృద్ధికి సూపర్ ఇంటెండెంట్, వైద్య అధికారి ల్యాండ్ హ్యాండోవర్ సర్టిఫికెట్ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అందజేయడం జరిగింది. అనంతరం: ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం తెలియజేయడం జరిగింది ఎమ్మెల్యే గిత్త జయసూర్య. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రభుత్వ అధికారులు వైద్య అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.!!

### మిడ్తూరు ఎంపిడిఓ ఆఫీసు లో సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న . ఎమ్మెల్యే . జయసూర్య

నందికొట్కూరు నియోజకవర్గంలో మిడ్తూరు మండలం ఎంపిడిఓ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నందికొట్కూరు శాసన సభ్యులు. గిత్త. జయసూర్య పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రజల క్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. అలగే వివిధ శాఖల పనితీరును రివ్యూ చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్. వీరం ప్రసాద్ రెడ్డి, మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం అయినది.

# రహదారికి 'శివం రోడ్'గా నామకరణ వినతి

- కోరుట్లలో సత్యసాయి మందిర రహదారికి 'శివం రోడ్'గా నామకరణ వినతిపత్రం
- కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన
- భగవాన్ శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ప్రతినిధులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏకలవ్య నగర్ నుండి సత్యసాయి బాబా మందిరానికి వెళ్లే ప్రధాన రహదారిని 'శివం రోడ్' గా నామకరణ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రవిందర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని ట్రస్ట్ బోర్డు తీర్మానం ఆధారంగా సమర్పించినవారు.. మేనేజింగ్ ట్రస్టీ చింత అశోక్, కోశాధికారి గుండేటి ఆనంద్, ప్రచార కార్యదర్శి శ్రీమతి చింత రూపలత, జీవిత ట్రస్టీ శ్ భీమనాతి వంశీధర్.

### ఆధ్యాత్మిక ప్రాధాన్యం

ట్రస్ట్ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, సత్యసాయి బాబా మందిరం కోరుట్ల పట్టణంలో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, ప్రతిరోజూ వందలాది మంది భక్తులు ఈ మార్గం గుండా దేవాలయానికి వెళు న్నారని తెలిపారు. ఈ మార్గానికి ఒక గుర్తింపైన పేరు ఉంటే భక్తులకు సౌలభ్యం కలుగుతుందని, స్థానిక ప్రాంతానికి గౌరవం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

### సామాజిక-సాంస్కృతిక ప్రయోజనాలు

'శివం రోడ్' అనే పేరుతో నామకరణ చేయడం వల్ల భక్తి భావనతో పాటు, సామాజిక చైతన్యం పెరుగుతుందని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. రహదారి పేరుతో స్థానిక ఉత్సవాలు, భక్తి కార్యక్రమాలు మరింత ప్రాచుర్యం పొందుతాయని, కోరుట్ల పట్టణ ఆధ్యాత్మిక పటంలో ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని వారు తెలిపారు.

### మున్సిపల్ అధికారుల స్పందన

మున్సిపల్ కమిషనర్ ఈ వినతిపత్రాన్ని స్వీకరించి, దాన్ని అధికారికంగా రికార్డులోకి తీసుకుంటామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే సంబంధిత నిబంధనల ప్రకారం సాంకేతిక, చట్టపరమైన అంశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### స్థానిక ప్రజల స్పందన

స్థానిక భక్తులు, ఏకలవ్య నగర్ నివాసితులు ట్రస్ట్ ప్రతిపాదనకు మద్దతు వ్యక్తం చేశారు. రహదారి నామకరణతో ప్రాంతానికి మరింత గుర్తింపు వస్తుందని, అభివృద్ధి పనులు సులభమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి, రోడ్డు సిగ్నేజీలు, వీధి దీపాలు, శుభ్రత పనులు పటిష్ఠంగా అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### సత్యసాయి ట్రస్ట్ ఆకాంక్ష

ట్రస్ట్ సభ్యులు మున్సిపల్ అధికారులతో కలిసి రహదారి అభివృద్ధికి సంబంధించిన ఇతర సౌకర్యాలు ు విద్యుత్ దీపాలు, పార్కింగ్, శుభ్రత వంటి అంశాలను కూడా దశలవారీగా అమలు చేయాలని కోరారు. నామకరణతో భక్తులకు సౌకర్యం మాత్రమే కాకుండా, కోరుట్ల పట్టణానికి ఒక సాంస్కృతిక ప్రతిష్ఠ కూడా లభిస్తుందని పేర్కొన్నారు.

# భవిష్యత్ తరాల రక్షణకు ఓజోన్ సంరక్షణ తప్పనిసరి



అపోలో యూనిర్శిటీ వీసీ డా. వినోద్ భట్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 16: ది అపోలో యూనివర్శిటీ స్టూడెంట్స్ ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. ప్రతాప్ సి రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఓజోన్ పరిరక్షణ ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక సందేశం అందించారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, "ఓజోన్ పొర భూమిపై జీవానికి సహజ సిద్ధమైన రక్షణ కవచం. దీన్ని సంరక్షించడం ద్వారా ఆరోగ్యాన్ని, వాతావరణాన్ని, భవిష్యత్ తరాల భద్రతను కాపాడవచ్చు" అని తెలిపారు. ఆయన ఓజోన్ చరిత్రను ప్రస్తావిస్తూ 1912లో కనుగొనడం నుండి 1985లో ఓజోన్ పొరలో 40 శాతం నష్టం బయటపడటం వరకు జరిగిన పరిణామాలను విద్యార్థులకు వివరించారు. 1987లో అన్ని దేశాలు కలిసి సంతకం చేసిన మాంట్రియాల్ ప్రోటోకాల్ ఓజోన్ రక్షణలో మలుపు తిప్పిందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఓజోన్ పొర ప్రాధాన్యత, ప్రపంచ ఒప్పందాల విజయాలు, పర్యావరణ పరిరక్షణలో యువత పాత్రపై వీడియో ప్రదర్శించారు. విద్యార్థులు సుస్థిరమైన జీవన శైలిని అనుసరించి పర్యావరణ సంరక్షణలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ముందుగా అవగాహన ర్యాలీ, చర్చలు, అవైర్‌నెస్ సెషన్లు నిర్వహించి "ఓజోన్‌ను కాపాడటం అంటే భూమిని కాపాడటం" అనే సందేశాన్ని బలంగా ప్రతిధ్వనింపజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. ఫిరోజ్ బేగమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- భూ భారతి సమస్యలు పరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి



**నేటి సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 16 :** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓ పి రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఉదయం 11 గంటల వరకు ఇద్దరికి మాత్రమే ఓ పి చూశారని మెడికల్ ఆఫీసర్ సత్య ప్రకాష్ని అడగ్గా మెడిసిన్ స్టోర్ లో మందుల పంపిణీకి వెళ్లివచ్చానని కలెక్టర్ కి తెలిపారు. ఒళ్ళు నొప్పులు, మాములు జ్వరం తో ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని డాక్టర్ లు చెప్పిన విషయాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఓ పి కౌంట్, ఫార్మా కౌంట్, మెడికల్ ఆఫీసర్ కౌంట్ తప్పనిసరిగా మ్యాచ్ కావాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం బీపీ మరియు షుగర్ పరీక్షలు చేయగా రెండు కూడా సాధారణంగా ఉందని డాక్టర్ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రి లోపల మెయింటైన్ మరియు శుభ్రంగా ఉందని సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఏంపిడిఓ ను ఆదేశించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని తహసీల్దార్ ను తెలిపారు. అనంతరం దౌలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 24 ఇళ్లు మంజూరు కాగా 22 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇరబోయిన లావణ్య ఇంటిని పరిశీలిస్తూ బేస్మెంట్ పేమెంట్ వచ్చాయని లబ్ధిదారులు తెలిపారు. ఇంటి నిర్మాణం బాగుందని మిగతా పనులు పూర్తి చెయ్యాలని ఆయా స్థాయిలో అమౌంట్ మీకు తప్పకుండా అకౌంట్ లో జమ అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. మండలంలో సైతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలో వేగం పెంచాలని ఏంపిడిఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, జగదేవపూర్ తహసీల్దార్ నిర్మల, ఎంపిడిఓ రామ్ రెడ్డి, కార్యదర్శి రాంరెడ్డి, వైద్యుడు సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు సంజీవని-ఆవుల యాదయ్య



- డబిల్ గుడా గ్రామంలో.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణ

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని డబిల్ గూడా గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర దయాకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అలవాల రాజు అల్వాల బాలరాజు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ... పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైయస్సార్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది అదే వైద్య సేవలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ చికిత్స కు అయ్యే ఖర్చులను 10 లక్షల కు పెంచిందని అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్న మధ్య పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంగా మారింది అని ఆవుల యాదయ్య తెలియజేశారు.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న ఆదేశాల మేరకు ఆరోగ్యం బాగు చేసుకున్నందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు బంగారం అమ్ముకోవడం తనకా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేలార్ ఆవేదన వ్యక్తం చేస్తారు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులు ఆరోగ్యాలకు కొంత ఉపశమనమని కలిగిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర దయాకర్ మరియు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బుర్ర జనార్దన్ కిషన్ బుగ్గని యాదయ్య కర్ణం జంగయ్య ఆవుల రాఘవేందర్ మండల రవీందర్ మాణిక్యము కూడా గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డేమోని దావీదు మరియు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కలిసి నడుద్దాం... రండి కేఎల్ఆర్ పిలుపు

- జపానీయుల 100 ఏళ్ల ఆరోగ్య రహస్యం ఇదే.
- సుఖసంతోషాలకు డబ్బు కాదు - ఆర్యోగం కావాలి: కిచ్చెన్న



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ కార్యాలయంలో.... కెఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుల 2 కి. మీ. నడక. ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు వూరికే అనలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉదయం నడక, వ్యాయామంతో వందేళ్ల ఆయుషను సొంత చేసుకోవచ్చని లక్ష్మారెడ్డి తెలిపారు. తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన నాయకులను చూసి మెయిన్ గేట్ వద్దే కారు దిగారు. అందరం కలిసి నడుద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ వేగంగా నడకను ప్రారంభించారు కేఎల్ఆర్. అందరూ కార్లు పక్కన పెట్టి ఆఫీసు వరకు 2.కి.మీ వరకు అడుగులు వేశారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... మనం తిన్న ఆహారం త్వరగా జీర్ణమవటం, మన ఒంట్లో క్యాలరీల కొవ్వును కరిగించుకోవాలంటే ఉదయం - సాయంత్రం వ్యాయామం లేదా నడక ముఖ్యమన్నారు. జపానీయులు 100 ఏళ్లకు పైగా బతకడానికి కారణం ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం అన్నారు. పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల ప్రస్తుత జీవితంలో.. చిన్నారులు సైతం ఒబెసిటీతో బాధపడటం, అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలంటే వయస్సుతో సంబంధం లేకుండా ఎక్స్ ర్ సైజులు, వామప్స్ తప్పకుండా ఒక గంట పాటు చేసి... పోషకాహారం తీసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు.

# నేత్రపర్వంగా కృష్ణాష్టమి వేడుకలు



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 16 :** శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వెంకట్రావుపేటలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాయరావు అరుణ రఘుపతిరావు, ఆలయ అర్చకులు రామకృష్ణాచార్యుల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం స్వామివారికి తిరుమంజలి సేవ, అభిషేక కార్యక్రమం, ఊయల సేవ, అఖండ భజన కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమం లు నిర్వహించారు.. మంగళవారం నాడు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి గోపాల కాలువల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు సాంప్రదాయ బద్దంగా ఆట పాటలతో కార్యక్రమం లో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహం గా పాల్గొని ఉట్లు కొట్టారు..పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సస్యశ్యామలం కావాలని స్వామి వారిని వేడుకున్నారు

# నేటి నుంచి స్వస్థ్ నారి స శక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల)రామచంద్రాపురం :** మండలంలో నేటి నుంచి 29 తారీకు సోమవారంవరకు కుప్పం భాదూర్ పిహెచ్ పరిధిలో స్వస్థనారి ససక్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కుప్పం బాదూరు వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి అన్నారు మంగళవారం పి హెచ్ సి లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నారాయణాద్రి హాస్పిటల్ సంయుక్తంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు మహిళల్లో రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ కిషోర్ బాలికలకుఆరోగ్య పరీక్షలో సికిల్ అనీమియా మానసిక వైద్య సేవలు చేయ వ్యాధి స్క్రీనింగ్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు అన్నారు 17వ తేదీన కుప్పం బాదూరు 18నమిట్టకండ్రిగ, 19నెత్త కుప్పం, 20న అనుపల్లి 26న బాలినాయుడుకండ్రిగ, 27న అప్పలాయిగుంట, 29న సి కాల్లేపల్లి ఆరోగ్య ఉప కేంద్రాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తేజశ్వరి కోరారు

# పోటాపోటీగా కబడ్డీ పోటీలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చారాల ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఎల్ క్రీడల్లో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు అండర్ 14 17 బాల బాలికల పోటీలు నిర్వహించారు ఈ పోటీలకి మండలంలోని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు ఈ పోటీలకు మండల విద్యాశాఖ అధికారి కేశ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ప్రారంభించారు ఈ ఆటలు పోటీలలో ఫలితాలలోకి వెళితే సీనియర్ బాలికల విభాగంలో పుదీ పట్ల విన్నర్స్ చౌడేపల్లి రన్నర్స్ బాలుర విభాగంలో చౌడేపల్లి విన్నర్స్ పుదుపట్ల రన్నర్స్ జూనియర్ బాలుర విభాగంలో చారాల విన్నర్స్ పుదుపట్ల రన్నర్స్ జూనియర్ బాలికల విభాగంలో పుదు పట్ల విన్నర్సు చౌడేపల్లి రన్నర్స్ ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిడి రామచంద్ర మండల కోఆర్డినేటర్ వెంకటేష్ బసవ మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు రాజేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కమిషనర్ ను సన్మానించిన ఉట్ల మత్స్యశాఖ సంఘం



**నేటి సాక్షి జిన్నారం :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఉట్ల గ్రామంలో ని చెరువు కుంటలపై ప్రత్యేకమైన నిఘా పెట్టాలని కమిషనర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, ఉట్ల ముదిరాజ్ సంగం అధ్యక్షులు పూజారి రాజు, ఉట్ల మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి వూజారి బిక్షపతి, ఉప అధ్యక్షులు కప్పర మహేష్, బోగురు బాల్లేష్ ముదిరాజ్, డైరెక్టర్ లు బోగురు మల్లేష్, పూజారి శ్రీను సుంకర బోయిన కృష్ణ,పూజారి శివరాజ్, పుట్టి బాబు, శిరుమని మల్లేష్, సుంకర బోయిన శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు...

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# జోహార్ కేశపల్లి రాములన్న మాదిగ.

**శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు.**



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ మండల పరిధిలోని గోదంగూడ గ్రామానికి చెందిన జిల్లా సీనియర్ నాయకులు కీ"శేషులు కేశపల్లి రాములు మాదిగ మొదటి వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామానికి వెళ్లి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఇంచార్జిలు దుడ్డు రామకృష్ణ మాదిగ,గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు మెట్లి ఆశన్న మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పరిగి ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ,వికారాబాద్ మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిస్టన్న మాదిగ, నవపేట్ మండల అధ్యక్షుడు సుధాకర్ మాదిగ,పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, మాదిగ మహిళా విభాగం జిల్లా నాయకురాలు పుష్ప రాణి మాదిగ, అన్నపూర్ణ మాదిగ, సీపీహెప్స్ జిల్లా అధ్యక్షురాలు మంజుల రెడ్డి,సీనియర్ నాయకులు మల్లేశం మాదిగ, రాములన్న కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ అధికారులు... ఒకసారి ఇటు కన్నేయండి



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్. జిల్లా.కొల్చారం :** మెదక్ – సంగారెడ్డి ప్రధాన రహదారి...కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ఎయిర్టెల్ టవర్ సమీపంలో విద్యుత్ స్తంభానికి నిలువెత్తు పొదలు దర్శనమిస్తున్నాయి. అసలే గత పదిహేను రోజుల నుంచి అకాల వర్షంతో కొన్ని గ్రామాలలో విద్యుత్ వైర్లు తెగిపోయిన సంఘటనలు ఉన్నాయి. పగలు రాత్రి ఎయిర్టెల్ టవర్ పక్కన ఉన్న స్తంభానికి కరెంటు వైరు ఎప్పటికీ మండుతున్నాయని చిన్న ఘనాపూర్ గ్రామ ప్రజలు తెలిపారు. మండల విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ స్తంభానికి అల్లుకున్న చెట్లను తొలగించాలని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న కరెంటు అధికారులు ఇంతవరకు కూడా కన్నెత్తి చూడకపోవడం ఎంత మేరకు సమంజసం. కరెంటు స్తంభానికి ఉన్న మూడ్ల పొదలను విద్యుత్ అధికారులు ఎప్పుడు బాగు చేస్తారో వేచి చూడాల్సిందే.

# మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం అవగాహన ర్యాలీ




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మన డబ్బులు మన లెక్కలు" అనే యాప్ పై అవగాహన ర్యాలీ సి రామాపురం గ్రామ సమైక్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నుంచి పురవీధులలో స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈయాప్ యొక్క ప్రధాన ఉద్దేశం ప్రతి సంఘం వివరాలు, సభ్యుల వివరాలు, వారి పొదుపులు, వారి అప్పులు, చెల్లించిన వాయిదాలు, ఇకపై చెల్లించాల్సిన అప్పు నిల్వ మొత్తము , లెక్కలు కూడా ప్రతి ఎస్ జి మెంబెర్ కి నేరుగా ఈ యాప్ ద్వారా తెలుస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ప్రతి మహిళ పారదర్శకంగా తన లెక్కలు తను చూసుకోవచ్చు ఎవరి దగ్గర మోసపోయే పరిస్థితి ఉండకూడదని, ఇందులో ఏదైనా లెక్కల తప్పు ఉంటే(పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ లాగా సెల్ ఫోన్ లో 1 బటన్ నొక్కితే వారి లెక్కలు సంబంధిత సిబ్బంది అందరూ వెళ్లి వారికి పూర్తిస్థాయిలో లెక్కలు చెప్పి వారు సంతృప్తి చెందే వరకు వారి యొక్క లెక్కలను జవాబుదారీతనంతో సరిచేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య లీడర్లు మరియు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు

# లక్ష్య సాధనలో బ్యాంకులే కీలకం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు**

- **కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ DCC సమావేశం**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో వార్షిక ఋణ ప్రణాళిక ACP అమలులో బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించాల్సిన అవసరముందని కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో వివిధ రంగాలలో రుణాల పంపిణీ పురోగతిని సమీక్షించారు.

**మొత్తం లక్ష్యం - సాధనపై సమీక్ష**

ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో మొత్తం ₹8,847.86 కోట్లు లక్ష్యంగా నిర్ణయించగా, జూన్ 2025 నాటికి ₹1,875.10 కోట్లు పంపిణీ జరిగి 21 శాతం సాధన నమోదైనట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ నివేదికలో వెల్లడించారు. వ్యవసాయరంగంలో నిర్ణయించిన ₹5,310.31 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు ₹1,011.88 కోట్లు మాత్రమే అందజేయబడి 19.06 శాతం సాధనలోనే నిలిచిందని తెలిపారు.

**వ్యవసాయం %-% పంట రుణాలు వెనుకబాటు**

పంటరుణాల్లో నిర్ణయించిన ₹2,631.45 కోట్ల లక్ష్యానికి గాను కేవలం ₹583.52 కోట్లు మాత్రమే అందించబడి 22.17 శాతం సాధన నమోదైంది. వ్యవసాయ టర్మ్ లోన్లలో లక్ష్యం ₹2,376.96 కోట్లకు గాను 13.53 శాతం (₹321.58 కోట్లు) మాత్రమే సాధ్యమైందని నివేదికలో తెలిపారు. దీనిపై కలెక్టర్ బ్యాంకులను పంటరుణాల రీన్యువల్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**మీవీజు-ముద్రా యోజనలో మెరుగైన ఫలితాలు**

ఎంఎస్ఎంఈ రంగంలో నిర్ణయించిన ₹996.28 కోట్ల లక్ష్యానికి గాను ₹274.30 కోట్లు అందించబడి 27.53 శాతం సాధన నమోదైంది. ముద్రా యోజన (%ీవీవీ%) కింద మాత్రమే 34,249 లబ్ధిదారులకు ₹285.07 కోట్లు మంజూరైనట్లు లీడ్ బ్యాంక్ అధికారులు వివరించారు.

**ఇతర ప్రాధాన్యత రంగం**

ఇతర ప్రాధాన్యత రంగంలో నిర్ణయించిన ₹2,165.52 కోట్ల లక్ష్యానికి గాను ₹548.76 కోట్లు పంపిణీ చేసి 25.34 శాతం సాధన నమోదైంది. మొత్తంగా ప్రాధాన్యత రంగంలో ₹6,682.34 కోట్ల లక్ష్యానికి గాను ₹1,326.34 కోట్లు మంజూరు చేసి 19.85 శాతం సాధనలోనే నిలిచింది.

**బ్యాంకర్లకు కలెక్టర్ ఆదేశాలు**

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. బ్యాంకులు కేవలం రుణాల మంజూరులోనే కాకుండా, ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను ప్రతి నెలా నిర్వహించాల్సిన అవసరముందని చెప్పారు. PMEGP ప్రతిపాదనలను KVIC, DIC ద్వారా వేగంగా పంపిణీ చేయాలని, రైతుల రుణ రీన్యువల్‌లో ఆలస్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**సమన్వయంతోనే అభివృద్ధి**

'జిల్లా అభివృద్ధి కోసం బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలి. కొన్ని రంగాలలో వెనుకబాటు కనిపిస్తున్నా, సమన్వయం పెరిగితే లక్ష్య సాధన సాధ్యమవుతుంద'ని కలెక్టర్ సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి కిషోర్, జిల్లా అగ్రికల్చర్ అధికారి భాస్కర్, ఇండస్ట్రియల్ జీఎం యాదగిరి, డిఆర్డిఏ అధికారులు, బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటం సమంజసం కాదు



**రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్**

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం సమంజసం కాదని వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మొత్తం 17 మెడికల్ కాలేజీ లను గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రస్తుత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషి తో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారన్నారు వీటితో పాటు ఇప్పటికే ప్రారంభమైన కళాశాలలో 750 మంది విద్యార్థులు అడ్మిషన్ లో ఉన్నారన్నారు అంతేకాకుండా 2024 ఎన్నికల ముందు విజయనగరం పులివెందులలో మెడికల్ కళాశాలలు ప్రారంభం అయ్యాయన్నారు కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయటం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర విద్యార్థి విభాగం తరఫున ప్రైవేటీకరణ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు పేద విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపాలని అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పాన్ని నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు అదేవిధంగా పుంగనూరు శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషితో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాగం అయినటువంటి మదనపల్లిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు అని కొనియాడారు దాని నిర్మాణ పనులను నిలుపుదల చేసినన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు ఈ కార్యక్రమంలో నాగేంద్ర మల్లికార్జున షేర్ ఖాన్ చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే "స్పెషల్ సర్చ్" లు ఏర్పాటు చేయండి.**
- **డిఐజి, ఛార్మినార్ జోన్-VI, తఫ్సీర్ ఇక్బాల్.**



**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లా లో వార్షిక తనిఖీలలో భాగంగా, డిఐజి, ఛార్మినార్ జోన్ (జోన్ –VI), శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, మంగళవారం జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఐ జి మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు, నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిఐజి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్పి ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాళీలను వెంటనే విద్యా వలంటీర్ల తో భర్తీ చేయాలి

**టీ.పీ.టీ. ఎఫ్. రాష్ట్రకౌన్సిలర్ కే. రాజారెడ్డి,**



**నేటి సాక్షి జిన్నారం :** మంగళవారం జిన్నారం మండలంలోని చెట్ల పోతారం, గడ్డపోతారం వావిలాల,జిన్నారం, మంగంపేట ,శివానగర్ తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ ,సభ్యత్వ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఇటీవల ఇచ్చిన ప్రమోషన్ ల వలన ఏర్పడిన ఖాళీలను విద్యా వలంటీర్ల తో భర్తీ చేయాలని పాఠశాలల్లో మౌలికవసతులు మెరుగు పరచాలని,శిధిలావస్థకు చేరిన పాఠశాల భవనాల స్థానం లో కొత్త భవనాలు నిర్మించాలనీ డిమాండ్ చేశారు. లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్లు కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ,ఉపాధ్యాయుల నూతన పీఆర్సీ గురించి ఇంత వరకు ఊసేలేదు. అదే విధంగా సీ.పీ.యస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టీ.పీ.టీ.ఎఫ్ అధ్యక్షులు కె.రామచందర్, జిల్లా నాయకులు ఏం.ఆనందం, కె.వరప్రకాశ్, కే.రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
17 సెప్టెంబర్2025


# దొర ఏందిరో... నీ దొరతనం ఏందిరో..




- కమ్యూనిస్టు భావం
- నిజాం రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతంరంగు పుయ్యవద్దు.........
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు సభ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కందుకూరు మండలం టంకరి రామ్ రెడ్డి గార్డెన్ లో వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షతగా కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. మాతృభాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర స్వరం లిబాంచన్ దొర కాల్మొక్త అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది. హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు, భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం, బతుకమ్మలు ఆడించడం, మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగీర్దారులు, దేశముకులలో హిందువులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు. ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉ ండేవారు. ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు, తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య మహేశ్వర%శీ% మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్, సభలో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి బ్రహ్మచారి, రవి, అంజి, శివ రాకేష్ రమేష్ సుగుణమ్మ దేవమ్మ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు కొమగల రాజు సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి

# వేములవాడ -సిరికొండ రోడ్డు నిర్మాణానికి నిధులు

- 23 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు..
- ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌కు ముగింపు..
- సీఎం రేవంత్ రెడ్డి - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవతో సాధ్యమైన రోడ్డు..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు..
- ప్రజల్లో హర్షం వ్యక్తం..



**నేటి సాక్షి ప్రతినిధి,వేములవాడ : ( కోక్కుల వంశీ )** :వేములవాడ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరింది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న వేములవాడ%–%సిరికొండ రోడ్డు నిర్మాణానికి కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) కింద రూ.23 కోట్లు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సీఎం రేవంత్ రెడ్డి చొరవ

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రహదారి రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలసి తెలంగాణలో పలు రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ, వేములవాడ%–%సిరికొండ రోడ్డుకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేశారు.

## ప్రజల్లో ఉత్సాహం

వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామ శివారు నుంచి కొనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల, భూక్య రెడ్డి తండా మీదుగా ఆజ్మీరా తండా శివారు వరకు సుమారు 18 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరగనుంది. రోడ్డు పనులు ప్రారంభమయ్యే దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విప్ ఆది శ్రీనివాస్ స్పందన

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ –"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వేములవాడ నియోజకవర్గానికి ఎంతో అవసరమైన రోడ్డు నిధులు లభించాయి. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి, సీఎం కి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని అన్నారు.

## ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డిమాండ్

సిరికొండ ప్రాంత ప్రజలు పదేళ్లకు పైగా రోడ్డు కోసం డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో రవాణాకు ఇబ్బందులు తలెత్తడంతో పంటల రవాణా, విద్యార్థుల ప్రయాణం, అత్యవసర సేవలు కూడా సమస్యగా మారేవి. కొత్త రోడ్డు నిర్మాణంతో ఈ సమస్యలు తీరనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సర్కారు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటు

- ఫీజ్ రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపడం సిగ్గుచేటు
- బీజేవైఎం నాయకులు పట్లోల ధనుష్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలీ ) చేవెళ్ల న్యూస్ :** రెండేళ్లుగా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తుకుంటున్నా రేవంతు సర్కారు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటుకాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది.దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు? నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్‌లు చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదు? 'అల్లరి చేయొద్దు' అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినంత మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదు.ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఫీజు రీయింబర్స్ ఇవ్వడానికి లేని డబ్బులు ముఖ్యమంత్రి కమిషన్ల ప్రాజెక్టులకు ఎలా వస్తున్నాయి?ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు డిఏలు ఇవ్వమంటే 'నన్ను కోసుకొని తిన్న పైసలు లేవు' అని చెప్పిన ముఖ్యమంత్రి లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నాడు? కమిషన్లు దండుకునేందుకు రెండున్నర లక్షల కోట్లకు టెండర్లు పిలుస్తున్న రేవంత్ రెడ్డి.. విద్యార్థుల చదువు పట్ల నీకు శ్రద్ధ లేదా? విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల ఆలోచనలేదా? పెద్దమొత్తంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యాసంస్థలు నడిపించలేని పరిస్థితి వచ్చింది.బిల్లులు కట్టక పోవడంతో కరెంట్, వాటర్ కనెక్షన్లు కట్ చేస్తున్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ముఖం చాటేస్తున్నాయి.ఒకవైపు ఫీజు రీయింబర్స్మెంట్ రాక, మరోవైపు ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వచ్చింది. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి, కమిషన్లు పొందడంపై ఉన్న చిత్తశుద్ధి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడం పై లేదు. ఈ ప్రభుత్వానికి కమిషన్లు దండుకోవడంపై ఉన్న ధ్యాస, విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు పై లేదు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాటలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి?అతి తక్కువ కాలంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన విద్యా శాఖ మంత్రి, ముఖ్య మంత్రిగా నువ్వు చరిత్రలో నిలిచిపోతావు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నారూ



# గంగపుత్రులు జీవనోపాధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

- గంగపుత్రులు జీవనోపాధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుంది మాజీ మంత్రి
- బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల చెరువు ఘాట్లను దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగల సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దని గుర్తుచేశారు. ఒకప్పుడు చెరువులు మురికి కుప్పాలుగా ఉండేవి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ, ఎస్ ఎన్ డి పి నాలాల్ నిర్మించి, పూడికతీతల ద్వారా చెరువులు అతి సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి కోసం ప్రభుత్వం చెరువుల్లో చేపలు విడిచేవారని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క చెరువులో కూడా చేపలు విడలేదని మండిపడ్డారు.గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. విజన్ ఉన్న నాయకుడైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ %–% బోనాల పండుగల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేవారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1606 రోజులుగా పేదలకు అన్నదాన సేవలు

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్..



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1606 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయం అభాగ్యులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మంగళవారం అన్నదాతలుగా సిద్దంశెట్టి వేణు మరియు కుటుంబ సభ్యులు, వంగల శ్రీధర్ శ్రీదేవి దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, గజ్జెల శ్రీనివాస్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, వంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ఎఫ్.ఎం. రేడియో ప్రారంభం



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో ఉన్న పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ లో ప్రత్యేకమైన ఎఫ్.ఎం. రేడియో కార్యక్రమం ప్రారంభమైంది.మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యార్థులు వినోదభరితంగా, జ్ఞానపూర్వకంగా పాల్గొనేందుకు ఈ రేడియో ప్రారంభించబడింది. ఇందులో విద్యార్థులు వ్యాసాలు, ప్రసంగాలు, సామాజిక ప్రాధాన్యత గల అంశాలపై చర్చలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఈ రేడియో ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు నర్సయ్య,రమేష్, శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం డిసిపి అడిషనల్ సత్యనారాయణని సన్మానించిన చాకలి యాదయ్య

# మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో.. డివి సత్యనారాయణ అడిషనల్ డిసిపి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



బుధవారం
17 సెప్టెంబర్2025


# ప్రి ప్రైమరీ స్కూల్ దసరా సెలవులపై మెమోరాండం

- అంగన్వాడీ టీచర్లు - హెల్పర్ల తరపున ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిూశ్వరీ డైరెక్టర్ కి వినతిపత్రం

**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ) :** ప్రి ప్రైమరీ స్కూల్‌లలో దసరా సెలవులపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ, అంగన్వాడీ టీచర్లు.. హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిూశ్వరి డైరెక్టర్ ను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా మెమోరాండం సమర్పించారు.

## ప్రి ప్రైమరీ స్కూల్స్ సమస్యలపై చర్చ

ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ స్కూల్స్‌గా మార్చి నడుపుతున్నా, అక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు సెలవులు, వేతనాలు, ఇతర హక్కుల విషయంలో స్పష్టత లేకపోవడం గమనార్హమని ఆమె తెలిపారు. ముఖ్యంగా రాబోయే దసరా సెలవులు పై ఎటువంటి స్పష్టమైన ఉత్తర్వులు లేవని, దీనివల్ల ఉపాధ్యాయులు, సిబ్బందిలో గందరగోళం నెలకొన్నదని చెప్పారు.

## అంగన్వాడీల హక్కులు కాపాడాలి

ప్రి ప్రైమరీ స్కూల్స్‌లో సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు కూడా ఇతర పాఠశాల సిబ్బందిలానే సెలవులు, ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలి అని సాయిూశ్వరీ డిమాండ్ చేశారు. పండుగల సమయంలో వారికి ప్రత్యేక రాయితీలు, గౌరవ వేతనం పెంపు, పని భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వాన్ని జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

దసరా సెలవులపై వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలని, ప్రి ప్రైమరీ స్కూల్స్‌లో పని చేస్తున్న సిబ్బందిని కాపాడేలా ప్రభుత్వం ముందుకు రావాలని ఆమె స్పష్టం చేశారు. అంగన్వాడీ – హెల్పర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని పలువురు అంగన్వాడీ ప్రతినిధులు కూడా పాల్గొని తమ



సమస్యలను డైరెక్టర్ కి వివరించారు.

# బీరోల్, కోట్ పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ డిమాండ్.



**నేటి సాక్షి వికారాబాద్::** వికారాబాద్ జిల్లా కేంద్రం నుచ్చి బీరోల్, కోట్పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ కొంపల్లి లోని ఎస్ సి హాస్టల్ ,పాలిటెక్నిక్ కాలేజీ, మదన్ పల్లి, బీరెల్లీ గ్రామాల విద్యార్థులు విద్యను అభ్యసించడానికి జిల్లా కేంద్రంలోని పాఠశాలలకు, కళాశాలలకు వస్తారు.కొద్దికాలం క్రితం రోడ్లు సరిగా లేవని నేపంతో బిరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని తొలగించడం జరిగింది. దీంతో ఆయా గ్రామాల నుంచి పాఠశాలలు కళాశాలలకు చదువుకోవడానికి వికారాబాద్ పట్టణ కేంద్రానికి వచ్చే విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు ఆటో చార్జీలు కట్టలేక చదువుకు దూరం అవుతున్న పేద విద్యార్థుల పరిస్థితి నెలకొంది , అదేవిధంగా కోటిపల్లి నుండి వికారాబాద్ వచ్చే బస్సు పొద్దున 10:30 అవుతుంది దీంతో వారు తరగతులకు దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది కాబట్టి విద్యార్థులకు ఇబ్బందులు గురి కాకుండా సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ నాయకులు అరుణ్ , రాకేష్, మహేందర్ ,వెంకట్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన పిఏసిఎస్ చైర్మన్ ని సన్మానించిన సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఆదేశాల మేరకు.. కందుకూర్ మండల లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ సత్తినేని వెంకటరామిరెడ్డిని చల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య.. యొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

కమిషనర్ నరసింహ ప్రసాద్



**నేటి సాక్షి న్యూస్ చిత్తూరు సెప్టెంబర్ 16 :** పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు.వెంగళరావు కాలనీలో వర్షపు నీరు వీధిల్లో నిలుస్తుందనే ఫిర్యాదుపై పరిశీలించారు. స్థానికంగా మురుగునీటి కాలువలను పరిశీలించి, చేపడుతున్న పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడారు.మురుగునీటి కాలువలకు అవుట్లెట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని గుర్తించారు.కాలువలకు అవుట్లెట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేసి వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నగరపాలక పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు,గ్యాంగ్ వర్కులపై అధికారులతో సమీక్షించారు. నగరంలోని ప్రధాన రహదారుల వెంట బుష్ కటింగ్ పనులు జరుగుతున్నాయని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్యాంగ్ వర్కులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎంహెచ్వో డా.పి.లోకేష్ వివరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

- తెలంగాణ రైతాంగ పోరాటానికి వారసులమని చెప్పుకునే వారికి భూములు పంచే దమ్ముందా.
- బైరాన్ పల్లిని ప్రభుత్వం పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనీడిమాండ్.
- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.
- ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ



**నేటి సాక్షి :చేర్యాల. సెప్టెంబర్ 16**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైరాన్ పల్లి బురుజు వద్ద అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికే భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూములు గుంజి భూమిలేని నిరుపేదలకు వెట్టి చాకిరికి గురవుతున్న ప్రజలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులది ఎర్రజెండాలని ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని బిజెపి మేము వారసులం అని చెప్పుకోవడం సిగ్గుచేటని, తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని వాటిని పేదలకు పంచే దమ్ముందా అని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా రజాకార్లు, భూస్వాములు, దేశముకులకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా ప్రాణాలను త్యాగం చేసి కమ్యూనిస్టులు పోరాడారని వెట్టి చాకిరిని మట్టుపెట్టారని ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించారని, అన్ని వర్గాల ప్రజలను ఐక్య చేసి కుల మతాలకు అతీతంగా నడిపిన గొప్ప వర్గ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. బైరాన్ పల్లి చరిత్ర వీరోచితమైన పోరాటాల చరిత్రని ఒకేరోజు 96 మందిని బురుజు వద్ద,కూటిగల్ గ్రామంలో 22 మందిని ఒకే రోజు రజాకార్లు గ్రామాల మీద దాడి చేసి కాల్చి చంపారని ఊచకోత కోశారని అయినా ప్రాణాలకు విరవకుండా ప్రజలకు అండగా నిలబడి ఎర్రజెండా పట్టుకుని పోరాటం చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో ప్రాణాలర్పించిన త్యాగాల చరిత్ర ఉందన్నారు. ఈ పోరాటం కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఐక్యం చేసిందని కానీ బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని దొంగ నాటకాలు ఆడుతున్నారని ఇలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఈ పోరాటంతో ఏమిటి సంబంధమని ఈ పోరాటంలో వారి పాత్ర ఏమిటని ఎలా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటాన్ని వక్రీకరిస్తారని చరిత్ర చెరిపేస్తే చెదిరిపోదని ఇలాంటి వారికి పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులమైన ఽఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రైతులు కూలీలు వృత్తిదారులు మహిళలు గిరిజనులు మైనార్టీలు విద్యార్థి యువజనుల అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని మహిళలకు 2500 రూపాయలు, పెన్షన్లు పెంచుతామని, పేదలకు భూములు పంచుతామని, అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, చాలా హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బైరాన్ పల్లి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అర్హులైన పోరాటయోధులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బైరాన్ పెల్లి గ్రామంలో అర్హులుగా ఉండి లిస్టులు ఇచ్చినా కూడా ప్రభుత్వం పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని అమరుల ఆశయాలు నెరవేర్చే విధంగా తెలంగాణలో ప్రజారాజ్యం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అత్తిని శారద, జాలిగపూ శిరీష, అమ్ముల బాల నరసయ్య, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, బైరాన్ పల్లి గ్రామ నాయకులు భూషణ పోయిన రాజు, సంపత్, కుమారస్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండతో పెట్రేగిపోతున్న పోలీసులు

- తిరుపతి నగరంలో భూకబ్జాలకు చోటివ్వం
- సంపూర్ణమ్మ స్థలం కాపాడేందుకు కడ దాకా పోరాటం.
- ఎమ్మెల్యే ఇంటి ముట్టడికైనా వెనకాడం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అతివేగంగా విస్తరిస్తున్న తిరుపతి నగరంలో భూకబ్జాలకు అంతులేకుండా పోతోందని అధికార పార్టీ అండదండలతో, పోలీసులు తోడ్పాటుతో మహిళలు, పేదల స్థలాలే లక్ష్యంగా ఈ కబ్జాలు సాగుతున్నాయని వీటికి చరమగీతం పాడేందుకు ఎంతటి పోరాడానికైనా సిద్ధంగా ఉంటామని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎస్ ఎల్ వి నగర్ లో సంపూర్ణమ్మ స్థలం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐ, సిపిఎం, వైసీపీ, జనసేన,బిఎస్పి నేతలు పాల్గొని భూకబ్జాలకు వ్యతిరేకంగా జరిగే ఎలాంటి ఉద్యమాలకైనా తాము మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. సమావేశం లో పాల్గొన్న సిపిఐ, సిపిఎం కార్యదర్శులు, పి. మురళి,, వి. నాగరాజు లు మాట్లాడుతూ, వడమాల పేటకు చెందిన సంపూర్ణమ్మ 40 సంవత్సరాలు మునుపు తిరుపతి ఎస్ ఎల్ వి నగర్ లో స్థలము కొనుగోలు చేసి నేటికీ తన ఆధీనంలో ఉన్నా , 2005 లో ఎక్కడో కొనుగోలు చేసిన స్థల డాక్యుమెంట్లను అడ్డుపెట్టుకుని ఈ స్థలం కబ్జాకు పూనుకోవడం దుర్మార్గమన్నారు . భూకబ్జాదారుల ఆగడాలను నిరసిస్తూ, సంపూర్ణమ్మ స్థలం కాపాడాలని, గత సంవత్సరం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అడ్డుకట్ట వేశామని, అయినా మరోసారి ప్రస్తుత అధికార పార్టీ అండతో పెట్రేగి పోవడం నీచాతి నీచమన్నారు. భూకబ్జాల మీద ఇటీవల సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వీటిని అడ్డుకట్ట వేసేందుకు ఎంతటి పోరాటం కైనా సిద్ధపడి అడ్డుకట్ట వేయాలని తీర్మానించిన విషయం సందర్భంగా వారు తెలిపారు. తిరుపతిలో కొందరు భూ కబ్జాదారులు భూ దాహంతో పగటి వేషగాళ్ళు లాగా పార్టీలు మారినప్పుడల్లా తామూ పార్టీ పిరాయించి తమ కబ్జాలను నిరాటంకంగా కొనసాగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని పేర్కొన్నారు. తిరుపతిలో నిరుపేదల కోసం ప్రభుత్వ భూములు, మిగులు భూములు కబ్జా కు గురి కాకుండా వేలాది ఎకరాలు 30 వేల మందికి పైగా ఇంటి స్థలాలు ఇప్పించి స్వంతింటి కల నెరవేర్చిన ఘనత కేవలం వామపక్షాలకే దక్కుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అయితే అమాయకులైన మహిళలు, పేదలు,మధ్యతరగతి ప్రజల ఉద్యోగుల,, స్థలాల జోలికొస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. వృద్ధ మహిళలకు అండగా నిలిచాడని దుగ్ద తోనే సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ పై దొంగతనం కేసులో జైలుకు పంపడం తిరుపతి పోలీసుల నిర్వాకానికి పరాకాష్ట అన్నారు. జనసేన సీనియర్ నేత, తిరుపతి భూ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుట్టా నాగరాజు రాయల్ మాట్లాడుతూ స్థలం కు అసలైన యజమానులను పక్కన బెట్టి అవినీతి, అక్రమాలకు చోటిస్తూ పోలీసులు, రెవెన్యూ అధికారులు వ్యవహరించడం దారుణం అన్నారు. గత ప్రభుత్వంలోనే తాము ఈ స్థలానికి సంబంధించి సంపూర్ణ హక్కులు సంపూర్ణమ్మకే ఉన్నాయని అధ్యయనం చేసిన తర్వాతనే తాము వారి తరపున పోరాడామని పేర్కొన్నారు..అయితే ఈ ప్రభుత్వంలో సైతం సంపూర్ణమ్మకు ఎలాంటి అన్యాయం జరిగినా ఆమె వైపే తాము నిలబడతామని వెనకడుగు వేసే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు. రైతు సంఘ నాయకులు డాక్టర్ టి. జనార్దన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి పలువురి భూములు కబ్జాకు దోహదపడిందని ప్రభుత్వం మారినా నేటికీ కబ్జాలు కొనసాగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ సదస్సులో భూకబ్జాలపై అర్జీలు తీసుకుని ఆరు నెలలైనా నేటికీ సంపూర్ణమ్మ భూమి సమస్య ప్రభుత్వం దృష్టికి రాలేదానని ప్రశ్నించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జె.వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ రెవిన్యూ,పోలీసులకు లంచాలు ఇచ్చి భూ కబ్జాదారులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నారని వాటి వ్యతిరేకంగా తాము సైతం నిలబడతామని భరోసాఇచ్చారు వైసీపీ నేత వాసు యాదవ్ మాట్లాడుతూ తిరుపతిలో భూకబ్జాలకు తమ పార్టీ సైతం వ్యతిరేకంగా నిలబడి ఉద్యమాల్లో పాలు పంచుకుంటుందని పేర్కొన్నారు. కమిటీ తరపున జరిగే ఉద్యమాల్లో తమ పార్టీ కూడా భాగస్వామి అవుతుందని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ మాట్లాడుతూ తాను తమ సమీప బంధువున వృద్ధ మహిళకు అండగా నిలిచినందుకే తనను జైలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తన కుటుంబానికి వెన్నంటే నిలుస్తున్న అఖిల పక్ష నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పరిశోధక విద్యార్థిని కీర్తన, నీరజ సంపూర్ణమ్మ,చంద్రశేఖర రావు, తదితరులు మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయం తిరపతిలో మరెవరికీ జరగకుండా కాపాడాల్సిన బాధ్యత అఖిలపక్ష నాయకులదేనని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉల్లంగిస్తే తీవ్రంగా పరిణామాలు వుంటాయని పలువురు ఈసందర్భంగా తెలిపారు.ఈ సమావేశంలో వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరెడ్డి, శంకర్ రాజు, నిరంజన్ నాయుడు, రెడ్డప్ప నాయుడు, శాంతమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాజెక్టుల సాధన కొరకు పోరాడుతాం



- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.:రామాంజనేయులు

**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 16 :** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన కొరకు సిపిఐ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని భానుకచెర్ల హెడ్ రెగ్యులేటర్ వద్ద రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన సమితి ఆధ్వర్యంలో బొజ్జ దశరథ రామిరెడ్డి సారథ్యంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పై కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఐ పార్టీ తరపున సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి,రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రాయలసీమ రైతుల కోసం ప్రాజెక్టులు సాధిం చేందుకు సిపిఐ పార్టీ మొదటి నుండి ముందుండి అనేక పోరాటాలు చేసిందని అందుకు నిదర్శనం కడపలో నాలుగు సార్లు పార్లమెంటు సభ్యుడుగా సిపిఐ తరఫున ఎన్నికైన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పోరాట ఫలితంగా గండికోట రిజర్వాయర్కు ఆయన పేరు ఏర్పాటు చేయడం జరిగిందని,వెలిగొండ ప్రాజెక్టు కొరకు ఎన్నో పోరాటాలు చేసిన సిపిఐ మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య పేరును అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నరాజశేఖర్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టుకు పూల సుబ్బయ్య పేరు పెట్టారనీ దేశంలోనే ప్రాజెక్టుల కొరకు పోరాటాలు చేసిన సిపిఐ నాయకుల పేర్లను రిజర్వాయర్లకు,ప్రాజెక్టులకు పెట్టడం ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందని అలాంటి చరిత్ర సిపిఐ పార్టీకే ఉందని ఆయన తెలిపారు,రాయలసీమ ప్రాజెక్టుల కొరకు రైతులకు సాగునీటి అందించేందుకు సిపిఐ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని రాయలసీమ సాగునీటి సాధన సమితికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన కమిటీ సభ్యులు గంగిరెడ్డి,సిపిఐ జిల్లా సమితి సభ్యులుశ్రీనివాసులు ప్రతాపు,వెంకట్ చాంద్ బాషా, రాయలసీమ సాగునీటి సాధన సమితి సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు వినియోగించుకోగలరు

- మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) సెప్టెంబర్ 16 :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసూతి సేవలతో పాటు ఇకనుండి శస్త్ర చికిత్స సేవలు అందనున్నాయని మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. గత కొన్ని నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పట్టుదలతో ప్రారంభించబడిన ఆసుపత్రిలో మొదటి సరిగా శస్త్ర చికిత్స జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆపరేషన్ జరిగిన వ్యక్తులు పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆపరేషన్ చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి ని అభినందించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ ల చొరవతో గైనకాలజీ సేవలతో పాటు ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దండేపల్లి మండలానికి చెందిన లక్ష్మీ అనే గర్భిణి స్త్రీ , శుక్రవారం, శనివారం అనూష అనే గర్భిణి స్త్రీ లకు శస్త్ర చికిత్స చేయడం వారు పుట్టిన పిల్లలతో పూర్తి ఆరోగ్యంతో ఈరోజు డిశ్చార్జ్ అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గర్భిణీ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ స్రవంతి, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ పవిత్ర లతో పాటు అనస్థీషియా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గా మేము ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటామన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని రకాల వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, పిడియాట్రీషియన్ డాక్టర్ పవిత్ర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ప్రజలు తరలిరావాలి

- ఈ ఏడాది అత్యద్భుతంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం..
- ఇస్రో సహాయంతో క్రౌడ్ మేనేజ్మెంట్..
- శ్రీవారిపై అసత్య ఆరోపణలు చేస్తే క్రిమినల్ కేసులు..
- తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి..



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని తుడా చైర్మన్ టిటిడి ఎక్స్ అఫీషియో బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం తిరుమల అన్నమయ్య భవన్ లో జరిగిన పాలకమండలి సమావేశం అనంతరం జరిగిన మీడియా సమావేశంలో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింగాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఇతర బోర్డు సభ్యులతో కలిసి తుడా చైర్మన్ టిటిడి ఎక్స్ ఆఫిషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. గరుడ సేవ రోజు లక్షలాదిమంది భక్తులు స్వామి వారి వాహన సేవను తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తిరుమల క్షేత్రంపై శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అసత్య ఆరోపణలు చేసే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి వారిని జైలుకు పంపే విధంగా బోర్డులు తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇలవైకుంఠంలో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు దేశ నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ప్రజాపాలన దినోత్సవానికి సర్వం సిద్ధం

- ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పతాకావిష్కరణ



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా. మెదక్ :**కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవం ఏర్పాట్లను మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని పోలీస్ గౌరవ వందనం,పతాకావిష్కరణ గావించి ముఖ్యఅతిథి సందేశం ఉంటుందన్నారు. పోలీస్, రెవిన్యూ, సమన్వయంతో ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.


నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
17 సెప్టెంబర్2025
17


# బోయకొండ కొండక్రింద గల షాపులకు భహిరంగ వేలం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 16 :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు షాపు, రూముల వ్యాపారం చేసుకునేందుకు బహిరంగ వేలం ప్రకటన చేసిన విషయం తెలిసినదే ఆర్. సి. నెం. డి2/155/2025 తేది:03-09-2025. అమ్మవారి దేవస్థానం కొండ కింద భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నందలి రూములను వ్యాపారం చేసుకునేటకు లైసెన్స్ హక్కులు మంజూరి నిమిత్తం సెప్టెంబర్ 16 నుండి సెప్టెంబర్ 18 తేదీ వరకు కొండ కింద గెస్ట్ హౌస్ నందు బహిరంగ వేలం మరియు స్టీలు టెండర్ నిర్వహించబడినని గతంలోనే దేవస్థానం ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. షాపులో టెండర్ కొరకు దరఖాస్తు తో పాటు 20 వేల రూపాయలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం, దిగువపల్లి పేరిట పుంగనూరులో చెల్లుబాటు అయ్యే విధంగా బ్యాంకు డిడి సమర్పించాలని తెలియజేశారు. ఈ టెండర్ కాలము మొదటి సంవత్సరం 2025-26,2026-27,2027-28 ఏడాదికేడాది ముందస్తుగా బాడుగ చేయించవలెను. లైసెన్స్ దారుడు షాపు నందు మత్తు పదార్థాలు ప్రభుత్వ నిషేధిత పదార్థాలు విక్రయించరాదు. అట్లు విక్రయం చేసిన యడల దేవస్థానము అధికారులు లైసెన్స్ ను రద్దు పరిచే అవకాశాలు ఉన్నాయి. మొదటి రోజు 45 షాపులకు ధరఖాస్తులు అందాయని, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.

# "పోషన్ భీ-పడాయి భీ" కార్యక్రమం...

## ప్రీస్కూల్ విద్యపై అర్బన్ సిడిపిఓ మమత సమావేశం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అర్బన్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో 3 రోజుల "పోషన్ భీ-పడాయి భీ" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం "పోషన్ భీ - పడాయి భీ" కార్యక్రమంలో అర్బన్ అంగన్వాడీ టీచర్స్ లను టీమ్ లుగా ఎంపిడిఓ కార్యాలయంలో అర్బన్ సిడిపిఓ మమత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సూపర్వైజర్ షెడ్యూల్ ప్రకారం మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా 3 నుండి 6 సంవత్సరాల ప్రీ స్కూల్ పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్య, గురించి అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు రాధిక, వాణి, లీలా కుమారి, నజీమా బేగం, నాగమణి, పద్మ. బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ప్రముఖ ఫోక్ సింగర్ వరం..




**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం ప్రముఖ తెలుగు జానపద గాయని వరం కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. దర్శనంలో భాగంగా ముందుగా వారు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారిని అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
18
బుధవారం
17 సెప్టెంబర్2025

# తెలంగాణ ప్రజలు విమోచన దినోత్సవంలో పాల్గొనాలి

**ఏనుగు సుదర్శన్ రెడ్డి**



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 16 :** నిజాం నిరంకుశ పాలనకు విముక్తి కలిగించిన సెప్టెంబర్ 17 వ తేదీని అధికారికంగా విమోచన దినోత్సవం జరపాల్సిన ప్రభుత్వాలు ఒక వర్గం ప్రజల మనోభావాల పేరుతో విస్మరించడం దుర్మార్గమైన చర్య, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆంధ్రా పాలకులు విస్మరించారు అని విమర్శించిన కేసీఆర్ తన పదేండ్ల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ చర్యలకు కొనసాగింపుగా విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించకపోవడం తెలంగాణ ప్రజలను పోరాటాన్ని అవమానించడమే అవుతుంది గతంలో నిజాం రాజ్యంలో భాగంగా ఉన్న కర్ణాటక మహారాష్ట్ర ప్రభుత్వాలు ఆయా ప్రాంతాల్లో సెప్టెంబర్ 17 ను అధికారంగా నిర్వహిస్తున్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే గోల్కొండ జిల్లాపై జాతీయ జెండాను ఎగురవస్తామని పేర్కొన్న బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 16 :** ఉప్పల్ బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శులు తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారిదువ్వల రమేష్ సాయి వెంకట్ ముదిరాజ్ తీగల భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో రచ్చబండ కార్యక్రమం

**వైఎస్ఆర్సిపి**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 16 :** చౌడేపల్లి మండలంలోని కాగతి,కొండయ్య గారి పల్లి, లద్దిగం, ఆమినిగుంట గ్రామపంచాయతీలలో వైయస్సార్ సిపి నాయకులు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో, పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు చౌడేపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి గ్రామ స్థాయి నాయకులకు కమిటీ ఏర్పాటు విధానాలు, నియమ నిబంధనలో అమలు పద్ధతులు స్పష్టంగా వివరించాము. అలాగే మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు ఒకే వేదికపై చేరి, పార్టీ బలపరచడంలో వారి పాత్రలు బాధ్యతలు, ముందుకు అనుసరించవలసిన దిశలో స్పష్టమైన మార్గదర్శకత పొందారు. అలాగే ప్రతి గ్రామంలో విభాగాల ఆధారంగా కమిటీలు నిర్మించి యువత, మహిళలు, రైతులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, సోషల్ మీడియా, వాలంటీర్ల వరకు అన్ని వర్గాలకు ప్రతినిధిత్వం కల్పించాలన్న స్పష్టమైన ఆదేశాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపితం మరియు సంస్థాగత గ్రామపద్ధత మరింత బలబడుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు రుక్మిణమ్మ , వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, సర్పంచులు సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు చంగా రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, వెంకటరెడ్డి, చలపతి నాయుడు, సిద్ధిక్ భాష, షంషీర్, మునికృష్ణ నాయుడు, రమేష్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మండల స్థాయికి ఎన్నికైన కర్లపాలెం హై స్కూల్ విద్యార్థులు



- **వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన కర్లపాలెం హై స్కూల్ విద్యార్థులు**
- **విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** స్కూల్ గేమ్స్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన వివిధ పోటీలలో కర్లపాలెం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విజయ శ్రీ తెలిపారు. మండల స్థాయి అండర్ 17 చెస్ పోటీలలో 9వ తరగతి చదువుతున్న షేక్ సుబాన 2స్థానం ను కైవసం చేసుకున్నారు. బాలుర విభాగంలో షేక్ సముల్లా తృతీయ స్థానం పొందారు అండర్ 17 బాలికల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో డి. వర్షిత ప్రథమ స్థానాన్ని, 400మీ లో పి శైలజ ప్రథమ స్థానం యు. స్రవంతి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. 100మీ లో యు. స్రవంతి ద్వితీయ స్థానం పొందారు. షార్ట్పుట్ విభాగంలో యు. స్రవంతి ప్రథమ స్థానాన్ని పొందారు. అండర్ 14 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతి చెందిన కొండముది పల్లవిప్రథమ స్థానాన్ని, రిహానా ద్వితీయ స్థానం షేక్ కరీనా తృతీయ స్థానాన్ని పొందారు. 400 మీటర్ల పరుగు పందెంలో తుమ్మ షేక్ రిహానా ద్వితీయ స్థానాన్ని, షేక్ అల్సియా తృతీయ స్థానాన్ని గెలుపొందారు. అదేవిధంగా 600మీటర్లు %శ్రీ% పరుగు పందెంలో షేక్ రిహానా ప్రథమ స్థానం పొందారు. షాట్ పుట్ విభాగంలో నాగ పల్లవి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ 17 బాలుర షాట్ పుట్ మరియు లాంగ్ జంప్ విభాగంలో పటాన్ జహీర్ భాషా ఖాన్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా జట్టు క్రీడా విభాగంలో అండర్ 17 కబడ్డీ ప్రథమ స్థానం (బాలికలు)అండర్ 14 విభాగం కబడ్డీ బాలికలు ప్రథమస్థానం,బాలురు ప్రథమ స్థానం,అండర్ 17 విభాగం కోకో బాలికల జట్టుప్రథమ స్థానం కోకో బాలురు జట్టు ప్రథమ స్థానం ,అండర్ 14 విభాగం బాలికల జట్టు ప్రథమ స్థానం బాలురు జట్టు ప్రథమ స్థానం మండల జట్టుకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విజయ శ్రీ ఫిజికల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# అధికార పార్టీ మనుషుల.. మజాకా!?

- **జోరుగా ఇసుక మాఫియా**
- **నిద్రమత్తులో అధికారులు**

**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట,బి. ఆర్. నాయక్ సెప్టెంబర్ 16 :** అధికార పార్టీ నేతల అక్రమాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. అధికార పార్టీ మనుషులంటే ఎలా ఉంటది? ఆ రేంజ్‌లోనే వ్యవహారం సాగిస్తున్నారు అధికార పార్టీకి చెందిన నాయకులు. ఇసుక స్మగ్లర్లు ఆకేరు వాగును చెరబడుతున్నారు. ఈ వాగులో ఇసుక తవ్వకాలకు రాత్రి ఎలాంటి అనుమతుల్లేనప్పటికి ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ లూటీ చేస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, , బొజ్జన్నపేట గ్రామాల్లో రాత్రి అనధికార ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయి. రాత్రి పబ్లిక్‌గా ఇసుక తరలిస్తూ లక్షలు దోచుకుంటున్నారు. ఇటీవల మండలంలోని బ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇసుక తరలిపోతున్నా, కళ్లు మూసుకున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ నేతలు అవినీతి కార్యకలాపాలకు పరాకాష్టగా కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. డోర్నకల్ నియోజకవర్గం ఓ ప్రజాప్రతినిధి, ఆయన అత్యంత సమీప బంధువులు ఇసుక వ్యవహారంలో రెచ్చిపోతున్నారు. ఇప్పటికే మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, కొమ్మలవంచ, బొజ్జన్నపేట గ్రామాల్లో సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. నియోజకవర్గ అధికార పార్టీ నేతే



తరలిస్తున్నాడని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**కీలకం.. అధికార పార్టీ మనుషులు**

సామాన్యుడేమో గంపెడు ఇసుక దొరక్క అల్లాడిపోతుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం ఆ ఇసుక ఆధారంగానే రూ. లక్షలకు పడగలెత్తుతున్నారు. ఇసుక మాఫియాలో సంబంధిత అధికార పార్టీ మనుషులు కీలకంగా చక్రం తిప్పుతున్నారు. తన అనుచరులను అక్కడే ఉంచి, ఇసుక లోడింగ్ కు అవాంతరాలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయిస్తున్నాడట. గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను నగరానికి తరలిస్తున్నారు. అది కూడా రాత్రి 6 నుంచి ఉదయం 6 గంటల వరకు ఇసుకను తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే వాగుల్లో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# వైభవంగా ప్రారంభమైన కల్యాణ వెంకటన్న పవిత్రోత్సవాలు



- **అంకురార్పణ ఉత్సవాల్లో పాల్గొన్న చెవిరెడ్డి కుటుంబీకులు**
- **పవిత్రోత్సవాల నిర్వహణ బాధ్యత తీసుకున్న చెవిరెడ్డి సోదరుడు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జరిగే పవిత్రోత్సవాలకు మంగళవారం రాత్రి అంకురార్పణ జరిగింది. ఆయల వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబీకులతో పాటు ఆయన సోదరుడు చెవిరెడ్డి రఘు నాథరెడ్డి దంపతులు హాజరై ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వినాయకుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి అక్కడ నుంచి తీసుకువచ్చిన పుట్టమట్టితో ఆలయం వద్దనున్న యాగశాలలో వైదిక క్రతువులను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులతో పాటు వేద పండితులు హాజరై యాగం నిర్వహించి పవిత్రోత్సవాలను నిర్విఘ్నంగా పూర్తి చేయడానికి సకల దేవతామూర్తులను ఆహ్వానించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి యాగ శాలకు వేంచేపుగా తీసుకువచ్చారు. అంతకు ముందు సుగంధపరిమల భరిత ద్రవ్యాలతో యాగ శాలను శుద్ధి చేసి వేద మంత్రాల నడుమ ఆగమోక్తంగా అంకురార్పణ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామి, అమ్మవార్లను ఊరేగించగా భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీతో పాటు కుటుంబ సభ్యులు హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

**మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు**

కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల అంకురార్పణ తరువాత ఆలయంలోని మూల విరాట్‌తో పాటు పరివార దేవతామూర్తులకు, ధ్వజస్తంభంకు పవిత్రాలను సమర్పించడం, యాగశాలలో వైదిక క్రతువులను నిర్వహిస్తారు.

# ఇస్రో అంశాలు విద్యార్థులకు అందించాలి

**కలెక్టర్ సిక్తపట్నాయక్**

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 16 :** ఇస్రోను సందర్శించిన ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో అక్కడి అంశాలు విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా సీవీ రామన్ సైన్స్ ఫోరమ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ఇస్రో సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు జ్ఞాపికను అందించి కృతజ్ఞతలు తెలిపారు.. ఇస్రో సందర్శన వివరాల గూర్చి ఫోరమ్ సభ్యులు కలెక్టర్ కు వివరించారు.. సైన్స్ ఫోరమ్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగేలా కార్యక్రమాలు రూపొందించి అమలు చేసేందుకు తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇస్రో పర్యటన విజయవంతం గా పూర్తి చేయడం పట్ల సైన్స్ ఫోరమ్



సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈ లో గోవిందరాజులు, సీవీ రామన్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు కనకప్ప, ఉపాధ్యక్షులు వార్ల మల్లేశం ప్రధానకార్య దర్శి రాములు, యాదయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.